
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 03, డిసెంబర్ 2024 16 పేజీలు





# 7న మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

హాజరు కానున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

వచ్చే ఏడాది జూన్ వరకు కాలేజ్ లో ఫస్ట్ బ్యాచ్ క్లాస్ జరిపేందుకు ప్లాన్

పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో డిసెంబర్ 2 ప్రభాతవార్త

2వ పేజీలో...





# పదిరోజుల్లో.. ఇందిరమ్మ ఇండ్లు

16 లో..

టేకులపల్లిలో 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల శంకుస్థాపనలు

మండలంలోని పలు సమస్యలపై మంత్రికి వినతులు

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య కుటుంబాన్ని పరామర్శ

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టేకులపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద ప్రజలకు రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలోని మంత్రి



## రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు

# కట్టుదిట్టమైన చర్యలు

16 లో..

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల

రఘునాథపాలెం డిసెంబర్ 2 ప్రభాతవార్త

రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.





## ప్రణాళిక ఖరారుకు..

# కసరత్తు

ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల

ధాన్యం కొనుగోళ్లలో అధికారుల బిజీ

ప్రారంభమైన యాసంగి వ్యవసాయ పనులు

విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలంటున్న రైతులు

వారబంది విధింపునకు నిర్ణయం

ప్రభాతవార్త, ఖమ్మం : వానాకాలం వ్యవసాయ పనులు పూర్తికావచ్చాయి. ధాన్యము ఇళ్లకు చేరింది. మార్కెట్ కు రైతులు తరలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించగా ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం తక్కువగా ఉండటంతో మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మారు. కొందరు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్మక తప్పలేదు. ఎట్టకేలకు వానకాలం వ్యవసాయ పనులు పూర్తికాగా ఇక యాసంగి వ్యవసాయ పనులపై దృష్టి సాధించారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇంతవరకు యాసంగి లో వరి సాగుతో పాటు ఇతర పంటల ప్రణాళిక అధికారులు ప్రకటించలేదు. ఒకటి రెండు రోజుల్లో ప్రకటించేందుకు ప్రయత్ని స్తున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద యాసంగి పంటల సాగుకు గాను ప్రణాళిక సిద్ధం చేసే పనులు అధికారులు ఉన్నారు.



2 లో..

# ప్రణాళిక ఖరారుకు కసరత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంత నీరు అవసరము అవుతుంది అనే విషయ మైప్రతి పాదనలు స్వీకరిస్తున్నారు. ఈ ఎన్ సి శివం కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నట్లు తెలుస్తుంది. యాసంగి పంటకు నీటి విడుదలపై ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది. అందుకు అనుగుణంగానే రైతులు పంటల సాగు చేపట్టే అవకాశం ఉంటుంది. గతంలో డిసెంబర్ 10 నుంచి జనవరి 10 వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత వారబందీ విధించారు. ఈ యాసంగికి ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. రైతులు మాత్రం ఎడమ కాలువ కింద యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించారు. నార్లు పోసుకున్నారు. సాగర్ నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల చేస్తేనే అధిక దిగుబడి వస్తుందని పలు సర్వేల్లో తేలినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారబంది కూడా అమలు చేశారు. ఈ విధంగా చేస్తే నీటిని పొదుపు చేయటంతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు. తొమ్మిది రోజులపాటు నీరు విడుదల చేసి ఆరు రోజులపాటు నిలుపుదలకు ప్రతిపాదించారు. ఈనెల పది నుంచి ఏప్రిల్ 15 వరకు ఎడమ కాలువ నీరు విడుదల చేసేందుకు ఉన్నతాధికారులకు సూచించినట్లు సమాచారం. అదేవిధంగా ఏప్రిల్ లో చెరువులను కూడా నింపుకుంటే వేసవిలో తాగునీటి సమస్య ఉండకుండా నివారించవచ్చని అభిప్రాయ పడుతున్నారు. వేసవిలో కూడా తాగు నీటి సమస్య లేకుండా నివారించేందుకు అధికారులు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో సుమారు 6.50లక్షల ఎకరాలకు ఈ యాసంగిలో సాగర్ ఎడమ కాలనీరు విడుదల చేయాల్సి ఉంది. దీంతోపాటు ఆంధ్రాకు కూడా నీరు సరఫరా చేయాల్సి ఉంది. ఖమ్మం జిల్లాలో 2,54,000 ఎకరాలకు 32 టీఎంసీల నీరు అవసరం ఉందని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రస్తుతము వానాకాలం ధాన్యం కొనుగోలు విషయంలో దృష్టి సారించారు. క్షణం తిరగలేకుండా పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో యాసంగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే విషయంలో కొంతమేరకు ఆలస్యం జరిగింది. రైతులకు ఇబ్బందులు కలగకుండా విత్తనాలు , ఎరువులు సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒక పని తర్వాత మరో పని మీద పడడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఇబ్బందులు పడక తప్పటం లేదు. ఇది ఇలా ఉండగా రైతులు ఎక్కువగా విత్తనాలను వెదజల్లే పద్ధతి పై దృష్టి సారించారు. సదరు పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీలను పెట్టి వరి నాట్లు వేసే దానికంటే డ్రం సీడర్ వెదజల్లే విధానానికి రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

జిల్లాలో యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమైనప్పటికీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో మాత్రం అధికారులు వెనుకబడ్డారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. వానాకాలంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి రావడంతో కూడా అధిక స్థాయిలో దిగుబడి వచ్చేలా రైతులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసి సహకరించాలని రైతులు కోరుతున్నారు. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని సాగు ప్రణాళికను ప్రకటించాలంటున్నారు.

## అతిథి అధ్యాపకురాలు కొరకు దరఖాస్తు స్వీకరణ

*బూర్గంపహాడ్, డిసెంబర్ 2,ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ జూనియర్ కళాశాల నందు ఖాళీగా ఉన్న అధ్యాపకురాలు పోస్ట్ కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రత్యేక అధికారి సుశీల సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు .సివిక్స్ బోధించుటకు అతిథి అధ్యాపకురాలు అవసరమైనందున ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు ఆసక్తిగల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు బయోడేటా ఫామ్ సంబంధిత సర్టిఫికెట్లు బిఈడి తప్పనిసరి ఆధార్ జిరాక్స్ జత చేయాలని పేర్కొన్నారు .అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం ఉంటుందని మెరిట్ లిస్ట్ ఆధారంగా డెమో ఆధారంగా సెలక్షన్ ప్రక్రియ ఉంటుందని ఆమె పేర్కొన్నారు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

*అశ్వాపురం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండికుంట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వ సనీయ సమాచారం మేరకు స్థానంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం సాయంత్రం మెరుపు దాడి చేశారు. దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను 24 వేల రూపాయల నగదు, ఐదు సెల్ ఫోన్లు, 3 బైకులను ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష

*అశ్వాపురం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.*



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తద్యమని ఎస్సై రవూఫ్ అన్నారు.సోమవారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ సమీపంలో ఆయన విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు వాహనంతో పాటు వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపేవారు అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు. తాగి వాహనాలు నడపడం వల్ల దేశంలో సంవత్సరానికి లక్ష 50 వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మద్యం మత్తులో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు శిక్షలు తప్పవు అని తెలిపారు ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 7న మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శంఖుస్థాపన

**ఖమ్మం బ్యూరో డిసెంబర్ 2 ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండల కేంద్రం వైఎస్సార్ నగర్ వెళ్లే బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ శంఖుస్థాపన కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం ఫామయిల్ తోటలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్,లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా పాలన వారోత్సవాలు లో భాగంగా శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టినట్లు సూచించారు. సువిశాలమైన ప్రాంతంలో 40 ఎకరాల్లో 4 లక్షల స్క్వేర్ ఫీట్ల తో,166 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజ్ బిల్డింగ్ ను విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దనట్లు మంత్రి పేర్కొన్నారు.వచ్చే ఏడాది జూన్ లో మెడికల్ కాలేజ్ లో క్లాస్ లు ప్రారంభించేందుకు ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు. ఇదే కాలేజ్ లో బాయ్స్,గర్ల్స్ కొరకు ప్రత్యేక హాస్టల్,ల్యాబ్ ఇతరేతర మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రిక్వెస్ట్ మేరకు,సీఎం తో మాట్లాడి 40 ఎకరాల ప్రతిపాదనను క్యాబినెట్ లో ఆమోదింప జేసినట్లు మంత్రి చెప్పారు.ప్రస్తుతం కాలేజ్ లో 100 సీట్లకు అడ్మిషన్ లు ఇచ్చారని,మరో 50 సీట్లు పెంచాలని హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లగా...పరిశీలనలో ఉన్నట్లు మంత్రి చెప్పారు. రఘునాథ మండల కేంద్రంలోనే స్వామి నారాయణ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కు,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలకు స్థలం కేటాయింపు జరగడం హర్షదాయకం అన్నారు.ప్రజాభీష్టం మేరకు అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 40 ఏళ్లుగా తన శక్తి వంచన లేకుండా ప్రజాసంక్షేమం కొరకు రాజకీయాల్లో పని చేస్తున్నట్లు చెప్పారు.మండల కేంద్రంలోని భూములు ఫామయిల్ తోటలకు లాభదాయకంగా ఉంటాయని సూచించారు. ఫామయిల్ కు ప్రస్తుతం రూ.20,413 ధర పలుకుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి ఈఏడాది మినిమం గ్యారంటీ ధర కల్పించాలని రైతుల పక్షాన కోరనున్నట్లు చెప్పారు.ఇప్పటి వరకు ఫమాయిల్ సీడ్స్ కొనుగోలు చేసేందుకు 14 ప్రైవేట్ కంపెనీలకు లైసెన్స్ లు జారీ చేసినట్లు చెప్పారు.రైతులు ఫమాయిల్ సాగుకు చేస్తే కోతుల బెడదకు,ప్రకృతి కి భయపడాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రతి ఏడాది లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా బాగోలేకపోయిన,ప్రజా సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు.దాదాపు జాతీయ రహదారుల పనులు కూడా పూర్తి చేసినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణ లో రైతులు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం ను పండించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రైతాంగం వద్దనే వరకు రైతు భరోసా,వడ్లకు బోనస్ ఆగదని చెప్పారు.రైతులు సన్నాలు,వరి వస్తే ఉరి అన్నోళ్లకు,ఇప్పుడు వారికి సిరులుగా మారాయని ఎద్దేవా చేశారు. పామాయిల్ పంట సాగు చేసే రైతులకు రూ.50 వేలు ఇస్తాం. మొక్కలు కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పామాయిల్ తోటలు వేసే రైతాంగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి ఏటా లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తక్కువ నీరుతో పంటను సాగు చేసుకోవచ్చని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 32 జిల్లాలలో పామాయిల్ సాగు చేసేందుకు కృషి చేయడమే తన లక్ష్యం అన్నారు. మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ రాజేశ్వరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి బాయి,జడ్పి సీఈఓ దీక్షారైన, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**రైతన్నలకు రైతు భరోసా అందజేస్తాం :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 2*

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.రాష్ట్రంలో ప్రజా ఆసిస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను సోమవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున డప్పువాయిద్యాలతో, బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతని,దేశానికి అన్నం పెట్టే రైతన్న సంతోషంగా ఉండాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు పార్టీ ఇచ్చిన ఇచ్చిన ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,500 రూపాయలకే వంట



గ్యాస్,రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పథకాలను అమలు చేశామని, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయల ఆర్థిక సాహాయం అమలకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు.గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పులు ఊబిలో కురుకుపోయి దివాలా తీసిందని,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి,పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన ఘనత గత పాలకులదన్నారు. రాష్ట్రం ఆర్థిక సమస్య ఎదుర్కొంటున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు కారణంగా పేదలపై భారం పడిందన్నారు.గత పదేండ్ల లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి,రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు.లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.వరి వేస్తే ఉరి అన్న సన్నాసులు బిఆర్ఎస్ నాయకులని,సన్న రకం ధాన్యానికి మద్దతు ధర తోపాటు క్వింటా కు 500 రూపాయల బోనస్ సైతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,పార్టీ యువజన నాయకులు కొరస ఆనంద్, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పేరం వెంకటేశ్వరరావు,పరిమి వెంకటేశ్వరరావు, తోలెం కళ్యాణి,ఈసం భవతి,బండారు సాంబశివరావు,ఆరె నవీన్,తోలేం అర్జున్, కిషోర్,మల్లయ్య, నవాతి శ్రీను,పడాల రాము,బూర రవి, కొమరం రాములు, మద్దెల సమ్మయ్య, కస్తూరి లింగయ్య, స్వతంత్ర రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు ట్రై బుల్ ఫార్మింగ్ మహాస భ

## గిరిజనుల మధ్య తెరపడనున్న భూవివాదం

సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం ప్రాంతంలో గత కొంతకాలంగా గిరిజన రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఉమ్మడి భూ వివాదాన్ని పరిష్కార దశలో భాగంగా ఈ నెల నాలుగో తారీఖున ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ మహాజన సమావేశం గంగారం రైతు వేదిక వద్ద నిర్వహించి తలపెట్టినట్లు బెతుపల్లి గంగారం పర్సనఇన్చార్జి ఎస్ డి వి రామిరెడ్డి పత్రికలకు తెలిపారు గంగారం గ్రామ సమీపంలో 50 మంది గిరిజనులకు దాదాపు 125 ఎకరాల భూమిని ఉమ్మడి ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో సాగు చేసుకోవటానికి పూర్వం ప్రభుత్వం ఇచ్చింది ఈ సంఘంలో వారికి ఎన్నిక జరగబోయే సరికి రెండు వర్గాలుగా ఏర్పడి ఈ ప్రాంతంలో ఉమ్మడి భూమిపై గిరిజనుల మధ్య వివాదం నెలకొని పోలీస్ స్టేషన్ ఖమ్మం డిసిఓ వరకు వెళ్ళింది ఈ మేరకు ఖమ్మం డిసిఓ గంగాధర ఆదేశాల మేరకు ఉమ్మడి ఆస్తిగా ఉన్న భూమిలో వేసిన చెరుకు పంట కోతకు రావటంతో అట్టి పంట నష్టం జరక్కుండా కోసి ఫ్యాక్టరీకి పంపి వచ్చిన డబ్బులను మహాజన సభలో సభ్యులు చూసిన మేరకు పర్సనఇంచార్జ్ పేరుతో డిసిసి బ్యాంకులో జమ చేసి సంఘం ఎన్నిక అయిన తర్వాత అట్టి డబ్బు వారికి ఇచ్చేటట్లు తదితర అంశాలను ఈ మహాజన సభలో సంఘ సభ్యులు మరియు అధికారుల సమక్షంలో చర్చించనున్నట్లు సమావేశానికి సంఘ సభ్యులు సకాలంలో హాజరు అవ్వాలని పర్సనఇన్చార్జి రామ్ రెడ్డి కోరుతున్నారు

## ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసిన కళాకారులు

### ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్న హస్తకళల చైర్మన్



మధిర డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా అంతడుపుల నాగరాజు కళాజాత బృందాలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని రెడ్డి గార్డెన్ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమాలను రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యం మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతాజయాకర్, పలు అధికారులు కాంగ్రెస్ నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. . ఈ సందర్భంగా నాయుడు సత్యం మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా కళా ప్రదర్శన చేశారని అభినందించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ముందుకు



సాగుతున్నది అన్నారు. రైతు సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించడంతో పాటు ఇచ్చిన హామీల భాగంగా రుణమాఫీని చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ఆర్థిక లోటును అధిగమించి చేపట్టడం జరుగుతుందని, దీనిని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోయినా స్పందించని బిజెపి నాయకులు 10 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన పనులపై విమర్శలు చేయడం ఆ పార్టీ రాజకీయ నైతికత విధానాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తాసిల్దార్ రాంబాబు, ఖమ్మం డీపిఆర్ఓ ఖాసిం , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, రంగా హనుమంతరావు, దారా బాలరాజు, చావా వేణు మొండితోక సుధాకర్, తలుపులు వెంకటేశ్వర్లు, యెన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, పుతుంబాక శ్రీక్రిష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

### ఫిర్యాదు దారునికి సమాచారం లేకుండా

# ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు





కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుందని,అట్టి భూమిని స్వాధీనం చేసుకుని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా అధికారులు ఎట్టకేలకు స్పందించారని ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యుడు కత్రం పుష్పరాజ్, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల నాయకులు కనకం మైసయ్య అన్నారు. సోమవారం కూసుమంచి మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా అధికారులు తమకు కనీసం సర్వే చేస్తున్నట్లుగానీ, భూమి కొలతలు తీస్తున్నామని కానీ సమాచారం ఇవ్వకుండా ఖమ్మం రూరల్ తహసీల్దార్ వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. హడావిడిగా తాము కొలతలు తీశామని చెప్పుకోవడానికి ఓ బోర్డు ఏర్పాటు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇదే విషయంపై త్వరలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి ఆభూమికి సంబంధించిన పూర్తి కాగితాలు చూపనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులు అలసత్వం వహించి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించబట్టే దళారులు తమకు ఇష్టం వచ్చినట్టు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## చలిప్రభావం నుంచి నారుమళ్లను సంరక్షించుకోవాలి



కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు నారుమళ్లను సంరక్షించుకోవాలని వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. సోమవారం నాయకన్‌గూడెం గ్రామంలో నారుమళ్లను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. చలిప్రభావంతో ఎదుగుతున్న నారుపై ప్రభావం పడుతుందని అన్నారు. జింక్ లోపం కూడా వచ్చే అవకాశం ఉందని సూచించారు. అందుకోసం జికుసల్ఫేట్ లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. నారుమడికి యూరియా వాడేముందు కిలో యూరియాకు రెండు గ్రాముల కార్బెండజం, మాన్కొజెబ్ మందులు కలిపి పిచాకారీ చేయాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువైతే అగ్గితెగులు ఆశించే ప్రమాదం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, చిత్తారి వెంకన్న, కిన్నెర భూమయ్య పాల్గొన్నారు.

## నేడు కొనుగోలుకేంద్రం ప్రారంభించనున్న మంత్రి

కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :



కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా 'ఏడాది పండుగ' నిర్వహించనున్నట్లు కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన జీళ్లచెరువు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే స్థలం పరిశీలించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, యువజన విభాగం నాయకుడు గోపి సింహాద్రి, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఐకేపీ గ్రామదీపిక నాగమణి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, రైతులు బాలబోయిన సీతారాములు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చిలుకూరులో ఇసుక ర్యాంపును ప్రారంభం



మధిర డిసెంబర్ 2 ప్రభాతవార్త

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపును సోమవారం అధికారులు ప్రారంభించారు. మండల పరిధిలో బుచ్చిరెడ్డిపాలెం, ఖమ్మంపాడు, చిలుకూరు గ్రామాలలో వైరా ఏరు నుండి ఇసుకను మహిళ సంఘాల ద్వారా విక్రయానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు చిలుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ నిడమానూరి సంధ్యవంశికృష్ణ ఆధ్వర్యంలో ఇసుక తోలకాలను అధికారులు ప్రారంభించారు. మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు భవన నిర్మాణాలకు ఇతర అవసరాలకు ఇసుక అవసరమైన వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, ఇ ఓ ఆర్ డి శాస్త్రి, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ నాయకులు మధిర మాజీ ఏఎంసీ చైర్మన్ రంగా హనుమంతరావు, అద్దంకి రవికుమార్, చావా వేణు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రుపాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని స్పెషలాఫీసర్ సరిత సూచించారు. పాఠశాలలో ఇంగ్లీష్, మ్యాథ్స్, బయో సైన్స్, కళాశాలలో పీజీసీఆర్‌టీ కెమిస్ట్రీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సీఆర్‌టీ ఇంగ్లీష్‌కు డిగ్రీ, బీఈడీ, ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలని, సీఆర్‌టీ మ్యాథ్స్‌కు డిగ్రీ, బీఈడీ, ఒక సంవత్సరం అనుభవం, కళాశాలలో పీజీసీఆర్‌టీ కెమిస్ట్రీకి పీజీ, బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈ పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన (2024-2025)వరకు మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 4వతేదీ సాయంత్రం 5గంటల్లోగా ఎర్రుపాలెం కేజీబీవీ నందు దరఖాస్తులను అందించాలని, ఇతర వివరాలకు 9652343885, 7731845147, 9989879884లో సంప్రదించాలని సూచించారు.

## రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



సుమారు 25 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి గాజులగూడెం - పాండురంగాపురం రైల్వే స్టేషన్ మధ్యన రైలు కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి ఒంటిపై సిమెంట్ రంగు టీషర్టు, బ్లాక్ కలర్ పాయింట్, మెరూన్ కలర్ పూమా స్వెటర్ ఉంది. ఇతర ఎలాంటి గుర్తింపు ఆధారాలు లేవు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మాస్టరన ఫిర్యాదు మేరకు జీఆర్‌పీఎస్సై సురేష్, ఆర్‌పీఎఫ్ ఏఎస్సై నరసింహాస్వామిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 8712658600 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.




## తుది శ్వాస విడిచిన తూము వెంకటేశ్వరరావు

**-నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే డా.తెల్లం**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ ప్రజలకు సుపరిచితుడైన తూము వెంకటేశ్వరరావు తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆదివారం కన్నుమూశారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీలో పార్థివదేహాన్ని ఉంచగా పలువురు ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయం తెలుసుకున్న వెంటనే భద్రాచలం చేరుకున్నారు. తూము వెంకటేశ్వరరావు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావుకు తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు తెచ్చుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. భగవంతుడు కుటుంసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పలువురు ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**-ఐటీడీఏ ముందు ధర్నా, ఏపీవోకు వినతి పత్రం అందజేత**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించి అనంతరం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రజబల్లి కాలనీ చెందిన ఆదివాసిలు గత 40 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారికి ఆటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు 58 కుటుంబాలకు ఇవ్వాలని ఆ వినతిపత్రంలోపేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఏపీవో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని, వారందరికీ పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, పోడు సాగుదారులు, మడకం సీతయ్య, మడకం నాగేష్, యసం చిన్నబ్బి, నూప మల్లయ్య , ఇరప ముత్తయ్య, కారం సింగమ్మ ,మడకం ఉంగమ్మ ,సున్నం సమ్మక్క, కనితి జోగయ్య ,మడకం వీరయ్య ,వీరపుగుట్టయ్య , ఉయక గీత, ముక్కోటి సురేష్ ,మడి అనిల్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆదివాసీ సంఘం డివిజన్ నాయకుడు సోందె మల్లుదొర సూచించారు. సోమవారం భద్రాచలం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారనే సమాచారం వచ్చిందని, హాస్టల్ యజమాన్యం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు అలవాటు పడకుండా తగు జాగ్రత్తలు మరియు చర్యలు తీసుకోవాలని కోరారు. మల్లుదొర వెంట కొమరం శంకర్, తెల్లం వీరస్వామి, బొర్ర బాలకృష్ణ ఉన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**-భద్రాచలం శాసనసభ్యుడు**

**డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విద్యార్థులు విద్యపై ధ్యాసపెట్టి ఉన్నతమైన విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఐటీసీ సౌజన్యంతో నిర్మించిన మంచినీటి సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే పాఠశాలలో వాలీబాల్ కోర్టు ప్రారంభం, ఇంకుడు గుంతకు శంకుస్థాపన తదితర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ... విద్యార్థులు విద్యపైనే ధ్యాస పెట్టాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఒక లక్ష్యాన్ని పెట్టుకుని విజయాలు సాధించాలని అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రత్నకుమారిలు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాలలో పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలోని విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఐటీసీ ఎమ్మెస్కే ప్రాజెక్టు అధికారులను పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాస రావు, నాయకులు రావులపల్లి రవికుమార్, అన్నెం సత్యనారాయణమూర్తి, ఐటీసీ ఎమ్మెస్కే ప్రాజెక్టు ఆఫీసర్ జయప్రకాష్, వాష్ ప్రాజెక్టు ఆఫీసర్ బాలకృష్ణ, సిబ్బంది సునీల్‌బాబు, వెంకట్, మల్లి, కృష్ణ, పలువురు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెల్లంను విమర్శించడం మానుకోవాలి

**-వెన్నుపోటు రాజకీయాలు రేగాకే తెలుసు**

**-కాంగ్రెస్ పార్టీపై గెలిచి బిఆర్ఎస్‌లో చేరినప్పుడు ఏమైంది ..?**

**-ఎన్నికల అప్పుడు వచ్చే తాత మధు కూడా మాట్లాడటం హాస్యస్పదం**

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ**

చర్ల, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పై గెలిచిన రేగా కాంతారావు పదవి కాంక్షతో బిఆర్ఎస్ పార్టీలో చేరి రాజకీయ ఓనమాలు నేర్పుకున్న కాంగ్రెస్ పార్టీ ని అభివృద్ధి కోసమే పార్టీలో చేరిన తెల్లం వెంకట్రావు ను రేగా విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, తెల్లంను విమర్శించడం హాస్యస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీ కృష్ణ అన్నారు.సోమవారం చర్లలోని మురళీ కృష్ణ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆ పార్టీకి నాయకులు కార్యకర్తలు లేక జనాలను డబ్బులు ఇచ్చి సమావేశానికి తరలించారని, అసలు ఆ పార్టీలో నాయకుల మద్య సఖ్యతే లేదన్నారు.పదేళ్ల అధికారంలో ఉన్న వారు ఏజన్సీ ప్రాంతంలో ఏం అభివృద్ధి పనులు చేసారో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు.రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ అని, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడారని అన్నారు.అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘటన కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు ఇలా చెప్పుకుంటుపోతే చాలా ఉందని అన్నారు. ఏడాది కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన ఘనతను చూసి తట్టుకోలేకనే లేనిపోని ఆరోపనలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మరో సీనియర్ నాయకులు పొలిన లంకరాజు మాట్లాడుతూ... బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరిన మమ్మల్ని స్రాప్ తో పోల్చిన తాతా మధుకు ఇక్కడ వారి గురించి ఏం తెలుసు అని మాట్లాడుతున్నారని, మీమందరం లేనిదే ఎన్నికలలో పార్టీ గెలిచిందా అని ప్రశ్నించారు.అనాడు ఆ స్రాప్ తోనే పనిచేయించుకున్నారుగా .. మీకు ఇక్కడ ఎవరైనా తెలుసా అసలు అని నిలదీశారు. ఓట్ల అప్పుడు ఏజన్సీలోకి వచ్చి రాజకీయాలు చేసే తాతా మధుకు మమ్మల్ని విమర్శించే అర్హత లేదన్నారు.ఉమ్మడి ఎంఎల్‌సిగా ఆయన ఏం అభివృద్ధి పనులు చేసారో గుర్తుతెచ్చుకోవాలని తెల్లం ను విమర్శించే అర్హత లేదన్నారు.ఏజన్సీ ప్రాంత ప్రజానికాని ఆయన ఎంతో సేవచేస్తున్నారని అభివృద్ధి కోసమే మీమంతా తెల్లం బాటలో నడుస్తున్నామని అనవసరంగా వెంకట్రావు ను విమర్శిస్తే తగిన బుద్దిచెపుతామని అసలు చర్లలో బిఆర్ఎస్‌కు నాయకత్వమే లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇర్పా వసంత్, తాటి రామకృష్ణ, శిరిపురపు శివ, గోసుల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల వేదికగా జరిగిన జూనియర్ ఛాంపియన్స్ విభాగంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించిన వృద్వీక అనే బాలిక, మరో బాలుడు రాష్ట్ర సబ్‌సబ్‌లో 26.35 మీటర్ల కిడ్స్ జావెలిన్ త్రో ఈవెంట్‌లో మొదటి స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదివారం తన కార్యాలయంలో క్రీడాకారుడిని అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.




## అనుమతులు లేకుండా ఉంచిన ఇసుక నిల్వలు గుర్తింపు

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం సారపాక ఐటిసిపిఎస్‌పిడి ప్రాజెక్టు గేట్ ఎదురుగా ఎస్బిఐ ప్రక్కనగల ఐటిసి వారి లారీ యార్డ్ లో గల ఖాళీ స్థలమునందు భారీగా ఇసుక నిల్వ(15 నుండి 20 లారీల ఇసుక)లను రెవెన్యూ సిబ్బంది సోమవారం గుర్తించారు. వెంటనే స్థానిక తహసిల్దార్ ఆదేశాల మేరకు ముగ్గు పోసి ఇసుక మొత్తాన్ని డిప్యూటీ తహసిల్దార్ రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్య, రెవెన్యూ సిబ్బంది సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే ఎక్కడైనా ఇటువంటి ఇసుక నిల్వలు ఉంచినట్లయితే పూర్తి సమాచారం మాకు అందించాలని, సమాచారం అందిన వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ అధికారికి తెలియజేస్తూ వారి ఆదేశాల మేరకు అది అక్రమ నిల్వలు అని గుర్తిస్తే వెంటనే వాటిని తప్పక సీజ్ చేస్తామని, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. అసలు ఈ లారీ యార్డు స్థలము నందు ఇంతటి భారీ ఇసుక నిల్వలు ఎందుకు ఉంచారని, వీటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారని ఈ ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తప్పక వివరాలు పై అధికారులకు మండల ప్రజలకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## సమాన గౌరవం, సమగ్ర వైద్యం లక్ష్యం...

**- రాష్ట్రం లో తొలిసారిగా ట్రాన్స్ జెండర్ల కోసం మైత్రి ట్రాన్స్ క్లినిక్స్**

**- వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం**





కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

సమాన గౌరవం, సమగ్ర వైద్యం లక్ష్యంతో రాష్ట్రం లో తొలిసారిగా ట్రాన్స్ జెండర్ల కోసం మైత్రీ ట్రాన్స్ క్లినిక్స్ వర్చువల్ విధానంలో గౌరవ ముఖ్య మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ట్రాన్స్ జెండర్లు సొసైటీలో వృద్ధి చెందాలని, ట్రాన్స్ జెండర్లకి వర్క్ షాప్ పెట్టి వారు ఉద్యోగాలలో స్థిర పడేలా, స్వయం ఉపాధి పథకం ద్వారా స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటాం అని, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానన్నారు. జిల్లాలో మొత్తం 126 మంది ట్రాన్స్ జెండర్ వ్యక్తులు ఉన్నారని, వారికీ కొత్తగూడెం ఏరియా హాస్పటల్ నందు ఓపి బ్లాక్ లో రూమ్ నెంబర్ 9 లో ప్రతి గురువారం ట్రాన్స్ జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ చర్మ వ్యాధి నిపుణులు, డాక్టర్ ప్రశాంత్ సైకియాట్రిస్ట్, డాక్టర్ మోహన్ కృష్ణ రెడ్డి జనరల్ మెడిసిన్ ని నియమించారు. కమ్యూనిటీ ఛాంపియన్స్ గా లాలస, అపూర్వ, కౌన్సిలర్ గా సఖి కౌన్సిలర్ ని నియమించామని తెలిపారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు ఆరోగ్య సదుపాయాలను కల్పించడం, అనారోగ్య సమస్యలు, సంక్రమించే వ్యాధులపై సూచనలు అందించడం, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంఘాలకు ఆరోగ్య సమస్యలపై పూర్తి అవగాహన కల్పించుట, కౌన్సెలింగ్ సేవలు ఈ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, ట్రాన్స్ జెండర్ వ్యక్తులు ఏదైనా సమాచారం మరియు అవసరాల కొరకు 155326 హెల్ప్ లైన్ నెంబర్ నీ వినియోగించుకోవాలి అని తెలిపారు మరియు ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్లు మరియు ఐ.డి.కార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, డి.ఎం.హెచ్.ఓ.భాస్కర్, కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రాధా మోహన్, కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి, సీడీపీఓ లు విజయ కుమారి , నవ్య శ్రీ , సఖి అడ్మిన్ శుభశ్రీ , మిషన్ శక్తీ కోఆర్డినేటర్ సంతోషి రూప, వైద్యులు, సెక్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, ట్రాన్స్ జెండర్ నాయకులు ఈశ్వరమ్మ, జానకమ్మ, షాహిన్, నవ్య, లాలస, అపూర్వ మరియు జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారామెడికల్ కళాశాలను వర్చువల్ గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు,అందులో భాగంగా ఈ రోజు ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పారామెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ పారామెడికల్ కళాశాలలో 30 డి ఎం సి టి మరియు 30 డయాలసిస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్ , వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్లు, వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అర్హులైన అతిథి అధ్యాపకులు నుండి ధరఖాస్తులు ఆహ్వానం

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి సోమవారం తెలిపారు. కళాశాలలో పీజి సీఆర్టీ సివిక్స్ - 1, పీజీసిఆర్టీ నర్సింగ్-1 ఫోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పీజీసీఆర్టీ సివిక్స్ పీజే సంబంధిత సబ్జెక్టులో బీఈడీ పూర్తి చేసిన వారు, పీజీసీఆర్టీ నర్సింగ్‌కు బీఎస్సీ నర్సింగ్ లేదా ఎమ్మెస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలన్నారు. ధరఖాస్తు ఫారంకు బయోడేటా, ఆధార్, విద్యార్హతకు సంబంధించిన ధృవపత్రాల జిరాక్స్ పత్రాలను జతపరచాలని కోరారు. ధరఖాస్తు ఫారాలను పాత లింగాల గ్రామంలోని కేజీబీవీలో ఈ నెల 5లోగా అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి




కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా కొత్తగూడెంలో ప్రజాసంఘాల ర్యాలీ



కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

మావోయిస్టులు అమాయక ఆదివాసీలను పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో హత్యలు చేస్తున్నారంటూ ఆరోపిస్తూ సోమవారం కొత్తగూడెం పట్టణంలో ప్రజాసంఘాలు ప్లకార్డులతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమాయక గిరిజనులను ఎన్‌కౌంటర్ చేసిన సమయంలో మాత్రమే కనపడే



మానవహక్కుల సంఘాలు ఇప్పుడు ఏమయ్యాయని, మావన హక్కుల సంఘం ఎవరికి ఉంది, నక్సల్స్ కోసమా, ప్రజల కోసమా అని ప్రశ్నించారు. మావోయిస్టులు తమ పార్టీ సిద్ధాంలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారంటూ అమాయక ఆదివాసీలను హత్యలు చేయడం చాలా దారుణమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధికి ఆటంకంగా మారుతూ, అక్కడ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సిద్ధాంతాలంటే ప్రజల శ్రేయస్సు కోరేలా ఉండాలి కానీ వారి ప్రాణాలకు ముప్పు తీసుకు వచ్చేలా చేయొద్దని హితవు పలికారు. ఇప్పటి వరకు మావోయిస్టులు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఎంతో మంది పేద, అమాయక ఇదివాసీలను ఇన్ఫార్మర్ నెపంతో హత్య చేస్తూ, వారిని తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ర్యాలీలో ప్రజా సంఘాల నాయకులు సాగర్ మల్హోత్ర, నాగరాజు, హేమంత్, అస్లాం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి



అల్లపల్లి డిసెంబర్02 ప్రభాతవార్త

కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హథిరామ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఎంపీ యుపిఎస్ పాతూరు గ్రామం పాఠశాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ శాంతారావు మరియు ఏ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. అలానే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల యొక్క సమస్యలన్నీ పరిష్కరించాలని 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని అసలు విద్యార్థుల మెనూ ఛార్జ్ పెంచాలని 37 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగాతక్షణమే పోస్టింగ్ ఇవ్వాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి ల జీతాలు వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యులు చందర్రావు నాగేశ్వరరావు సుజాత సమ్మక్క సరోజిని వేణుగోపాల్ నాగు రవీందర్ సురేష్ రాంబాయ్ తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ అసిస్టెంట్ లకు పోస్టింగ్ ఆర్డర్ అందించిన డిఎం.హెచ్.ఓ



కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నందు పీజీ బీఎస్సి లో జూనియర్ అసిస్టెంట్ గా లు ఉద్యోగ అర్హత పొందిన ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లైన సాయి మనోహర్, ఎ. నవ్య, జి.వెంకటేష్ లకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ తన కార్యాలయంలో వారికి పోస్టింగ్ ఆర్డర్ ను అందించారు. ఈ కార్ర్యమంలో సూపరింటెండెంట్ సుదర్శన్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డా. సుకృత సీనియర్ అసిస్టెంట్ రత్నం రాజు, శ్యామల,సమ్రీన్ పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలి

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

విద్యార్థులు ఎప్పటికప్పుడూ నైపుణ్యాలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలని ఎంఈవో తరి రాముల అన్నారు. సోమవారం పెద్దవూర గిరిజన గురుకుల పాఠశాల తరపున ఉచితంగా ఐఐటీ సాధించిన పవన్, శివాజీ విద్యార్థులకు ల్యాప్‌టాఫ్ అందజేశారు. విద్యార్థులు తన భవిష్యత్తుకు తామే బంగారు బాటలు వేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంఈవో తరి రాము, ప్రిన్సిపాల్ మంగ్తా భూకా , వైస్ ప్రిన్సిపాల్ మధుసూదన్, వార్డెను పరుశరామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన పీఆర్సీని తక్షణమే ప్రకటించాలి

**- రిటైర్డ్ అయిన టీచర్లకు బెనిఫిట్స్ తక్షణమే అందించాలి**
**- ఎస్‌టీయూ టీఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**
**- అధ్యక్షుడిగా మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా లాల్ అహ్మద్**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*
ప్రభుత్వం నూతన పీఆర్‌సీని తక్షణమే ప్రకటించాలని, గత పీఆర్‌సీ ఎయిర్స్‌ను ఒకేసారి చెల్లించాలని పీఆర్‌టీయూ టీఎస్ నూతన కార్యవర్గం డిమాండ్ చేసింది. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో సోమవారం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బి. మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా లాల్ అహ్మద్‌లను ఏకగ్రీవంగా ప్రకటించారు. వీరితో పాటు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బి.చందర్, గౌరవ సలహాదారుడిగా కే.సుధాకర్, అసోసియేట్



అధ్యక్షులుగా ఎం. జ్యోతిరాణి, ఏ. మోహన్, బి.భోజ్యాలాల్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా జీ.శంకర్, బీ. గోపాల్, ఉపాధ్యక్షులుగా బి.శ్రీను , ఎస్. లక్ష్మయ్య , బీ.వెంకట్, కార్యదర్శులుగా ఎం.సత్యనారాయణ, బి. రాజువల్, మహిళా కార్యదర్శిగా ఐ.దీనమ్మ, కోశాధికారిగా బి. సుబ్బారావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై తీర్మానాలు చేశారు. పెండింగ్ డీఏలను తక్షణం విడుదల చేయాలని, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐసీలను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాని అన్నారు. ఎప్పటికప్పుడు వివిధ రూపాల్లో ఉత్పన్నమయ్యే ఖాళీలను సీనియార్టీ





ప్రకారం పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులతో భర్తీ చేయాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయులందరికీ బెనిఫిట్స్‌ను తక్షణమే అందజేయాలని అన్నారు. 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులందరి సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, స్పెషల్ టీచర్ లకు (398 రూపాయల వేతనంతో పనిచేసిన) అందరికీ నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం రెమ్యునరేషన్ ను వెంటనే చెల్లింపు చేయాలి.

# జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

**- పాత పాల్వంచ హైస్కూల్ విద్యార్థి సురేంద్రకు మొదటి బహుమతి**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*
ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈరోజు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించడమైనది. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు జిల్లా స్థాయి పోటీలలో



పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పాత పాల్వంచ)కు చెందిన ఏ సురేంద్ర, ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జూలూరుపాడు)కు చెందిన హరేంద్రనాథ్, తృతీయ బహుమతిని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (పాల్వంచ)కు చెందిన ఎస్ కే సోఫియా గెలుచుకున్నారు. వీరితో పాటుగా మరో ముగ్గురు కన్సోలేషన్ బహుమతిని కూడా గెలుచుకున్నారు. వీరిలో మొదటి మూడు బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి వ్యాసరచన



పోటీలో పాల్గొననున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన వనరులను వాడుకోవడం భవిష్యత్ తరాలపై ఉన్న బాధ్యత అని, వీటిని వాడటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ నిర్వహించారు . జిల్లాలో మండలాల నుండి గెలుపొందిన 90 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ కార్యవర్గ సమావేశం

*రుద్రంపూర్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఉన్న ఐ ఎన్.టి.యు.సి.ఆఫీస్‌లో ఐఎన్టి సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచన మేరకు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచి కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ.... మొన్న జరిగినటువంటి స్ట్రక్చర్ మీటింగ్లో ఏఐయుటీసి నాయకత్వం కార్మికుల పక్షాన ఒక్క సమస్యను కూడా సాధించలేకపోయింది. ఐ ఎన్ టి యు సి యూనియన్ సంబంధించి మన సెక్రటరీ జనరల్ జన క్ ప్రసాద్ ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి తీసుకెళ్లి కార్మిక హక్కులు సాధించడానికి, విశేషమైన కృషి చేస్తున్నారని తెలపడం జరిగింది. కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఐ ఎన్ టి సి నాయకత్వం ముందుంటుందని, పిట్, బ్రాంచ్ సెంట్రల్ కమిటీలు చొరవతో పని చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉంటున్నందుకు అభినందన తెలియజేస్తూనే, రాబోకాలంలో కూడా ఇదే ఉత్సాహాన్ని కనపరచాలని, కాంగ్రెస్ పార్టీని ఐఎన్టిసిని ప్రగతి పదంలోఉంచడానికి కృషి చేస్తామనితెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ మెంబర్ నాయకులు బూటిక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు,



సకినాల సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ ట్రెజరర్ భీముడు ,బ్రాంచ్ కార్యదర్శి సైమన్ , ఏం అశోక్ , బాలు, పోచం శ్రీను విప్లవ రెడ్డి,, కాసర్ల సమ్మయ్య , మురళి,వెంకటస్వామి, హిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, గోపి కుమార్, సిహెచ్ కుమార్ స్వామి ,నటరాజ్, శంకర్ బాబు,సత్తార్ భాష, భరత్, నాగమోహన్, భాను కమల్ ,నాగేశ్వరరావు ,రమాకాంత్కా, శ్రీనివాస్, అర్జున్, అప్జల్ , దేవేందర్ రాయమల్లు, ఉద్యోగులు,మిత్రులు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు

## ఒపెన్ టెన్త్, ఇంటర్ స్పాట్ అడిష్మన్లు

*పెద్దపూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ ఒపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం డిసెంబరు 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందకు అవకాశం కల్పించినట్లు ెమండల విద్యాధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి అడ్మిషన్ కోసం టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం రెండు పాస్‌పోటోలు, ఇంటర్మిడియట్ కోసం ఎస్ఎస్‌సీ మెమో, టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ పోటోలు అవసరమన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

### వృద్దులకు దుప్పట్లు పంపిణీ

*ములకలపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మంత్రి తుమ్మల అనుచరులు అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో 125 మంది వృద్ధులకు, పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా అడపా నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రైతు బాగుంటేనే రాజ్యం శుభిక్షంగా ఉంటుందనే నినాదంతో రాష్ట్రంలో రైతుల శ్రేయస్సు కోసం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పండించిన ధాన్యంకు రైతులకు క్వింటాకు రూ.500ల బోనస్ వంటి ఎన్నో పథకాలతో రైతును రాజు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాలనలో 11నెలలు పూర్తి చేసుకొని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారం సుధీర్, వాడె శేషగిరి, గ్రామస్థులు కుంజా వెంకటేశ్వర్లు, కుంజా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### రామవరం హైస్కూల్‌ను సందర్శించిన డీఈవో

**- పాఠశాల నిర్వహణ పట్ల డీఈవో కితాబు...**



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో వెంకటేశ్వరచారి సందర్శించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటలపోటీలను



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వరచారి ప్రారంభించారు. అనంతరం పాఠశాల కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గత సంవత్సరం సాధించిన ఫలితాల వలే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.పాఠశాల పనితీరు పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం, కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోవిందాపురం (ఎల్) వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

బోనకల్, ప్రభాతవార్త,

సమస్యల పరిష్కారం చేయని ప్రజావాణి మాకొద్దు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం గమానికి చెందిన విద్యార్థులు ప్రజావాణి కార్యాలయం ముందు సోమవారం ఆందోళన నిర్వహించారు. గత సోమవారం ఖమ్మం నుంచి మండల పరిధిలోనే గార్లపాడు వరకు వస్తున్న బస్సుని గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం వరకు పొడిగించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారం రోజులు గడుస్తున్న అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవటంతో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రజావాణి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. దాదాపు గంటపాటు ఖీసమస్య పరిష్కారం చేయని ప్రజావాణి మాకొద్దుఖీ అంటూ పెద్ద ఎత్తున



విద్యార్థుల నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నా వద్దకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వచ్చారు. ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన సమయంలో ఎంఈఓ కూడా ఆ రోజు ఉన్నారు. ఎంఈఓ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఎస్ఎఫ్ఐ మధిర డివిజన్ మాజీ కార్యదర్శి గుగులోతు నరేష్ తో మాట్లాడారు. దీంతో వారు సమస్యను వివరించారు. గార్లపాడు వరకు వస్తున్న బస్సు ను కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోవిందాపురం ఎల్ వరకు పొడిగించాలని, ప్రతిరోజు గార్లపాడు లో 90 శాతానికి పైగా బస్సు ఎక్కేది గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విద్యార్థులు, ప్రయాణికులేనని వివరించారు. అనంతరం ప్రజావాణి అధికారుల వద్దకు సిపిఎం నాయకులు, విద్యార్థులు వెళ్లారు. మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు వారు సమస్యను వివరించారు. వెంటనే తహసిల్దార్ ఖమ్మం ఆర్టీసీ డిఎం తో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. దీంతో డిఎం స్పందిస్తూ రెండు రోజులలో పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు నాయకులు గుంపుల జయరాజు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

## కిషన్ రెడ్డిని విమర్శించే స్థాయి రేవంత్ కు లేదు

మధిర డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బిజెపి అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. సోమవారం మధిర లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతూ మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గ్యారంటీలను నమ్మి అధికారాన్ని కట్టబెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ఏడాది కాలం పూర్తయిన ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేని దుస్థితిలో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ చేయలేదని, రైతుబంధు కూలీ బంధు అమలు కాలేదని, మహిళలకు ఇస్తామన్న రూ 2500ల నగదు పంపిణీ ఊసే లేదని, రేషన్ కార్డులు ఇప్పటికీ గాల్లో దీపం గానే ఉన్నాయని ఆయన విమర్శించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు సంబంధించి తులం బంగారం మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నా తర్వాత ఖరీఫ్ రబీ సీజన్లు అయిపోయిన తర్వాత సంక్రాంతికి రైతు రైతుబంధు చెల్లిస్తామనడం రైతులను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ధాన్యం పండించిన ప్రతి రైతుకు 500 బోనస్ ఇస్తామన్న హామీని తుంగలో తొక్కి సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట మార్చారని అన్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయంలో మచ్చలేని నాయకుడుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కూడా రైతుల పట్ల వివక్షతో మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థతను చేతకానితనాన్ని ప్రశ్నించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరుష పదజాలంతో విమర్శించడం ను తీవ్రంగా తప్పుపట్టిన ఆయన రేవంత్ రెడ్డికి ఫిరాయింపులు తప్ప దేశ సమగ్రత రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్టదని అధికారం కోసం ఏ పార్టీలోనైనా చేరుతాడని, ఏ మాటైనా మాట్లాడతాడని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇలాంటివి అలవాటు లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమంలో భాగంగా ఈనెల 1 నుండి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు చర్యలు చేపట్టాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు బిజెపి సిద్ధంగా ఉన్నదని శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి ఎర్రుపాలెం మండల అధ్యక్షులు, నూతక్కి నరసింహారావు జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు మర్సకట్ల స్వర్ణాకర్ దేవరకొండ కోటేశ్వరరావు, మీనుగు శంకర్, బడిశా అర్జునరావు, కత్తి రవి, మాదిరాజ్ సాయిరామ్, అంకె హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం దేశానికి దిక్సూచి....

చింతకాని డిసెంబర్ 2 ప్రభాతవార్త..



.రాజ్యాంగం దేశానికి దిక్సూచిలా ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులు నేర్చుకోవాలని శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఫౌండర్ ఇనుకుల దివాకర్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్లో నవంబర్ 26వ తేదీన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ ,వ్యాసరచన పోస్టర్ మేకింగ్ డిబేట్ వంటి పోటీలకు బహుమతులను సోమవారం అందించారు ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ఎలా మాదిరిగా ఉపయోగపడుతుందో వివిధ అంశాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు రాజ్యాంగం పట్ల నేర్చుకోవాల్సి న విధివిధానాలను రాజ్యాంగం యొక్క మౌలిక స్వభావాలను ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు సామాన్య వ్యక్తి దగ్గర నుంచి దేశ అధ్యక్షుడిగా అయినటువంటి రాష్ట్రపతి వరకు ఎవరు ఎలా రాజ్యాంగంపై మలుచుకోవాలో క్లుప్తంగా వివరించడం జరిగింది అనంతరం వివిధ పోటి లలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పల్ తన్నీరు రామారావు ,వైస్ ప్రిన్సిపాల్ చాపలమడుగు తిరుపతిరావు, పాఠశాల కరస్పాండెంట్ వాహినిరెడ్డి, వేల్పుల కోటేశ్వరరావు ,పవన్ కుమార్, వెంకట్రావు, మురళి ఉపాధ్యాయునియులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# పంట కాలువ పరిశీలించిన సిపిఐ సిపిఎం బృందం.



బోనకల్: ప్రభాతవార్త,

రాపల్లి, గన్నవరం గ్రామాల రైతుల మాగాణి భూములలోని పంట కాలువను సిపిఐ, సిపిఎం బృందం సోమవారం పరిశీలించారు. ఆయా రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం మండల కార్యదర్శులు ఆనందరావు కిలారి సురేష్ లు మాట్లాడుతూ..రాపల్లి, గన్నవరం గ్రామాల రైతులు పంటల సాగుకు ప్రధాన కారణమైన వైరా ఆయకట్టుకు చెందిన తుమ్మల చెరువు బంధం కాలువ ముఖ్యమైనది అన్నారు. కానీ గత కొంత కాలంగా ఈ కాలువ ఏటువంటి మరమ్మత్తులకు నోచుకో పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ మొత్తం వివిధ రకాల జాతి గడ్డితో నిండిపోయి పూడికతీత లేకపోవడంతో అధ్వాన పరిస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుమారు 300 ఎకరాల పంట భూములకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇరు గ్రామాల రైతుల ఉపయోగపడే పంట కాలువకు సిమెంటుతో శాశ్వత మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని పై సమస్యలతో కూడిన వెళితే పత్రాన్ని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము కుమార్, సిపిఐ సిపిఎం నాయకులు ఆకెన పవన్, గుగులోతు నరేష్, నల్లమల నాగేశ్వరరావు, ఏనుగు రవికుమార్, కుడుముల కృష్ణారెడ్డి, ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి, గుంపుల జయరాజు, ఇరుగు బాబు, ఏనుగు చిన్నబ్బాయి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో సంగీత జన్మదిన వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త,

మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు మోటమర్రి గ్రామానికి చెందిన వాస్తవ్యులు మేడా రామారావు, కృష్ణవేణి, ల ప్రథమ కుమార్తె మేడ సంగీత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.శాంతి నిలయంలోని అనాధ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించి కేక్ కట్ చేసి. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా మేడ వారి కుటుంబ సభ్యులు రామారావు కృష్ణవేణి మాట్లాడుతూ. జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ. తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యాంగులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మెడ సత్యనారాయణ, మేడం మల్లేశ్వరి, మేడ సునీత మాజీ సర్పంచ్ కేతినేని ఇందు, కేతినేని హైమావతి, తాళ్లూరి సాయి, చింతల గోవిందరావు,

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు) వారి దేవస్థానంలో ఘనంగా కార్తీక మాస ముగింపు ఉత్సవం

### పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

కార్తీక మాసం అంటే హిందువులకి పరమ పవిత్రమైన మాసం .. . కార్తీక్ మాసం ముగింపు సందర్భంగా గౌరీ పాడ్యమిని ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు) వారి దేవస్థానంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు . ఆలయ అర్చకులు , శ్రీ స్వామివారి భక్త బృందం తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. తుమ్మలను శ్రీ స్వామివారి భక్త బృందం ఆలయ మర్యాదలతో సత్కరించింది. మహిళలు అధిక సంఖ్యలో గౌరీ పాడ్యమి కుంకుమ పూజలో పాల్గొన్నారు . కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులకు పూజా సామాగ్రిని ఉచితంగా దేవస్థానం అందజేసింది . శివుడు , శ్రీమహా విష్ణువులని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి , వారి అనుగ్రహం పొందేందుకు ఈ కార్తీక మాసం కన్నా పవిత్రమైనది మరొకటి లేదని అన్నారు . అందుకే ఈ కార్తీక మాసంలో ప్రత్యేకంగా శివాలయాలు , విష్ణువు నెలవైన పుణ్యక్షేత్రాల్లో భగవంతుడిని దర్శించుకొని భక్తులు అనుగ్రహం పొందుతారని అర్చక స్వాములు ఈ సందర్భంగా తెలిపారు .కార్తీక మాసం ముగింపు , పాడ్యమి సందర్భంగా ఆలయంలో జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు మాడిశెట్టి మదన్ మోహన్ , కొత్త సీతారాములు , నున్న మాధవరావు , సాదు రమేష్ రెడ్డి , కల్వకుంట్ల గోపాల్ , గజ్జల వెంకన్న , బాణాల లక్ష్మణ , శంకర్ నాయక్ , సింగం అంజయ్య , బొమ్మ ఉదయ్ , సాదు శంకర్ , బోజోడ్ల సత్యనారాయణ , సముద్రాల శీను , నల్లపు శ్రీనివాసు , లక్కీ స్వామి , బొమ్మ శీను , శ్రీశైలం , ఎస్కే జాకీర్ , చట్టు మంగ మాడిశెట్టి పద్మావతి , గెల్ల కృష్ణవేణి , వందనపు శీను , గూడపు నాగరాజు , లింగస్వామి శంకర్ , సతీష్ , ఈవో. రామకోటేశ్వరరావు , సదాశివరావు కృష్ణారావు , వంకాయల రమేష్ , మహంకాళి మల్లికార్జున్ , మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు



## సమాజంలో నేర ప్రవృత్తినికట్టడి చేద్దాం,,

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 2 ప్రభాతవార్త :*

సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న నేర ప్రవృత్తిని కట్టడి చేద్దామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు సోమవారం



ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు ప్రజల ధన మాన ప్రాణ రక్షణ ధ్యేయంగా ఏర్పాటు చేసిన డయల్ 100యువర్ పై సమీక్షించారు జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెలలో 34 41 కాల్స్ నమోదు చేశామని వివరించారు వాటిలో 64 ఫిర్యాదులపై వివిధ రూపాల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పేర్కొన్నారు, దొంగతనాలు సాధారణ ఘటనలు రోడ్డు ప్రమాదాలు అనుమానాస్పద మరణాలు ఒంటి కేసుల్ని పరిగణలో కి తీసుకున్నట్లు తెలిపారు కొంతమంది వ్యక్తులు డయల్ 100 పై అవగాహన లేకపోవడం వల్ల ఫేక్ కాల్స్ చేయడం వల్ల సమయం వృధా అవుతుందని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రోజువారి 24 గంటలు పోలీసుల సహకారం పొందవచ్చని సూచించారు

## పువ్వాడ ఉదయ నగర్ లో రూ 78 లక్షల సిసి రోడ్లకు మంత్రి తుమ్మల శంకుస్థాపం

*రఘునాథపాలెం డిసెంబర్ 2 ప్రభాత వార్త*

రఘురాదపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ గ్రామంలో సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రూ 78 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిగారు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయన పాల్గొని గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొని ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని పువ్వాడ ఉదయ నగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రతి రోడ్డును సిసి రోడ్డుగా మారుస్తానని ఆయన తెలియజేశారు. పువ్వాడ ఉదయ నగర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా నెలకొల్పడంలో మీరందరూ కూడా కృషి చేయాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్ధిక్, జక్కం స్వాతి, కొత్తపల్లి నాగమణి జరిగిన శారదా, దిశిలీ పార్టీ నుండి కూచిపూడి నరేష్, కొమ్ము సుధాకర్, రఫీ,బత్తుల వెంకన్న, ఇస్మాయిల్,వడ్లకుంట శివ, షేక్ సాదిక్ పాషా, పగడాల రాజు, శ్యాము తదితర పార్టీ గ్రామస్థాయి నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

*ఖమ్మం, డిసెంబర్ 02, ప్రభాత వార్త*

:రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 3న (మంగళవారం) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.00 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేని పేట తండాకు ఉదయం 1000 చేరుకొని మధ్యాహ్నం 240 గంటల వరకు జూలూరుపాడు మండలంలో పర్యటించనున్నారు .మధ్యాహ్నం 3.00 గంటలకు కూసుమంచి మండలం జీల్లచెరువులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి, మధ్యాహ్నం 330 గంటలకు మల్లేపల్లి, సాయంత్రం 4.00 గంటలకు గట్టు సింగారం, 430 గంటలకు నరసింహులగూడెం, 5.00 గంటలకు కూసుమంచి గ్రామంలో పర్యటించి సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్ ఎఫ్. చెక్కులను అందజేసి సాయంత్రం 6.00 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళ్లనున్నారు.

## మహిళలకు వంటల పోటీ

*ఖమ్మం కల్చరల్ నవంబర్ 2 : ప్రభాత వార్త:*

స్థానిక సింహాద్రి నగర్ 1, పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ భవనంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాక నైపుణ్యాలను జరుపుకునేటప్పుడు ఎల్పిజి నిర్వహణ మరియు వంటలో భద్రత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పోటీలో ఉత్సాహభరితమైన పాల్గొనడం జరిగింది, 21 మంది పాల్గొనేవారు సురక్షితమైన ఎల్పిజి కాదు హ్యాండ్లింగ్ పద్ధతులకు కట్టుబడి తమ వంట ప్రతిభను ప్రదర్శించారు. చందన్ డీఎస్ఓ ఖమ్మం), నగేష్ ( భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ) , సాహిల్ ధోబ్లే అసిస్టెంట్ సేల్ (వరంగల్) సహా న్యాయమూర్తుల ప్యానెల్ ఎల్పిజి భద్రత, డిష్ నాణ్యత, ప్రదర్శన మరియు శుభత వంటి ప్రమాణాలపై పాల్గొనేవారిని అంచనా వేసింది.. పోటీలో విజేతలు: ప్రథమ బహుమతి పోరంకి క్రాంతిద్వితీయ బహుమతి: కె ఉషా రాణితృతీయ బహుమతి జ్యోతిఈవెంట్ మధ్యాహ్నం 1:00 గంటలకు ముగిసింది, రోజువారీ వంటలో బాధ్యతాయుత వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారు మరియు ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ఈవెంట్ను విజయవంతం చేసినందుకు మరియు భద్రత మరియు అవగాహనను ప్రోత్సహించే ప్రచారం యొక్క మిషన్కు సహకరించినందుకు నిర్వాహకులు, పాల్గొనేవారు, కార్యక్రమంల బాదావత్ బాలకృష్ణ గాజుల సందీప్ నగేష్ బోనకల్ రమేష్ ముదిగొండ జె ఎస్ ఆర్ కిషోర్ రామారావు శ్రీలక్ష్మి రామకృష్ణ గాయత్రి గ్యాస్ మరియు న్యాయమూర్తులు మరియు హాజరైన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.



## తాండ్ర వినోద్ రావు కు ఆశ వర్కర్ల వినతి

*ఖమ్మం డిసెంబర్ 2, ప్రభాత వార్త:*

సిఐటియు ఆశ వర్కర్ల యూనియన్ ఆద్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత అనేక దశాబ్దాలుగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దీనికి సంబంధించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేస్తూ బిజెపి రాష్ట్ర నేత ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని , ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.



## కాశీ విశ్వేశ్వర స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 2 ప్రభాత వార్త*

ఖమ్మం నగరంలోని 26వ డివిజన్ సుగ్గల వారి తోట ఎస్పీ ఆఫీస్ రోడ్డు నందు గ లశ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కార్తిక మాసం చివరి రోజును తోలి పాడ్యమి తెల్లవారుజామునే మహిళలందరు నదులలో చెరువులలో దీపాలు వదులుతారు.కార్తిక మాసమంతా దీపాలు వెలిగించినవారు తోలి పాడ్యమి రోజున 30 వత్తులతో దీపాలను .అరటి దొప్పలలో దీపాలు వెలిగించి ప్రవహించే నదీ జలాలలో వదులుతారు. తరువాత శివాలయానికి వెళ్ళి శివునికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారాని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తోలి పాడ్యమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు కమర్తపు మురళి, మడూరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

*ఖమ్మం, డిసెంబర్ 2, ప్రభాత వార్త:*
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పింఛనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలిజిల్లా కలెక్టర్ ముజిమిలాఖాన్

## యస్.బి.ఐ.టి. కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్2, ప్రభాత వార్త:*
యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థులకు జరిగిన మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సు లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజిమిలాఖాన్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తను దైనందిక జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉదయకాలమున ధ్యానంతో పాటు శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలని తద్వారా జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని. సవాళ్ళను సులువుగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత ఒత్తిడి కారణంగా చెడు వ్యసనాలకు బానిసలై, తమ విలువైన జీవితాన్ని నష్టపరచుకోవటమే కాకుండా తమ యందు ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీవ్రమైన నైరాశ్యానికి లోనుచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులందరు మదకద్రవ్యాల విషయంలో అప్రమత్తంగా ఉండి తోటి స్నేహితులు ఎవరైనా ఇటువంటి వ్యసనాలకు లోనైతే సామాజిక బాధ్యతగా బాధితుల వివరాలు సంబందిత శాఖా అదికారులకు సమాచారము అందివటం ద్వారా వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును కాపాడిన వారవుతారని తెలిపారు.కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ దృష్టిని విద్య మరియు భవిష్యత్తు వైపు కేంద్రీకరించాలని, చెడు అలవాట్లకు చోటు ఇవ్వకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ట్రైనీ కలెక్టర్ మృణాల్ ఠాకూర్ ను కళాశాల ఛైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫర్ ఆఫీసర్ రాంగోపాల్రెడ్డి మరియు డి.సి.పి.ఒ. విష్ణువందన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా బి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు





# నిర్దేశ్శిత లక్ష్యం మేరకు హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్తల్లి కావడం ఒక వరం...**

**పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా**

**కాపాడుకోవడం మన ధర్మం అంబులెన్స్ ను**

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్**


*ఖమ్మం, డిసెంబర్ 02, ప్రభాత వార్త :*
నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో అంబులెన్స్ ద్వారా పక్కా కార్యాచరణ ప్రణాళిక తో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్ లో హెచ్.ఐ.వీ. ధృవీకరణ పరీక్ష నిర్వహణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంటాయని, పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.తల్లి కావడం ఒక వరమని, పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మమని ప్రచారం చేయాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి పాజిటివ్ వస్తే మందుల ద్వారా పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించవచ్చని, ఈ అంశం విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి రోజు అంబులెన్స్ ఎక్కడ పర్యటిస్తుంది, పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి మొదలగు నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. డి. రామారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, జాగృతి ఎన్.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ కె. కొండల రావు, వై.ఆర్.జి. ఎల్.డబ్ల్యూ.ఎస్. డి.ఆర్.పి. వి. శివ, జనవాని ఎం.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ ఏ. సుందర్ రావు, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ ప్రతినిధులు డి. సత్యకుమార్, ఎం. నాగయ్య, ఎం.డి. మహమ్మద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, జి.జి.హెచ్. కౌన్సిలర్ రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ డి.సురేష్, సుధాకర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.




# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు తాండ్ర వినోద్ రావు వినతి పత్రం అందజేత**

*ఖమ్మం డిసెంబర్ 2, ప్రభాత వార్త :*
ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో ఖమ్మం జిల్లా నుండి ఎంపికై శిక్షణ తీసుకున్నటువంటి లబ్ధిదారులకు బ్యాంకర్లతో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారి అభివృద్ధికి తోడ్పాటు ను అందించడానికి, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాసటగా నిలిచి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు ఈ పథకం తీసుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అటకెకించారని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న కుల వృత్తులు వారికి శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి నిధులు మంజూరు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ పథకం అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ వైపు చూస్తారనే భయంతోనే ఈ పథకాన్ని అటకెకించారని వారు మాట్లాడారు. బ్యాంకర్లతో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు అయ్యేలా చేయాలని కోరారు. ఇదివరకే కొంతమందికి శిక్షణ ఇప్పించారని, వారికి ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదని వెంటనే శిక్షణ పూర్తయిన వారికి రుణాలు మంజూరు చేసి వారికి చేయూత అందించాలని కోరారు. లేని పక్షంలో పేద ప్రజల తరపున పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బి మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, అవతి రామారావు, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.






# అన్నివర్గాల పేదలకు సంక్షేమ పథకాలు

- మీఅందరి కష్టంతోనే విజయం
- ప్రతిఒక్కరికి పార్టీలో గౌరవం
- అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు
- ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 : అన్నివర్గాల నిరుపేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేయడమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని, ప్రతి రైతు కుటుంబంలో వెలుగులు నింపుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో పాల్గొని మాట్లాడారు. మీఅందరి కష్టంతోనే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేశామని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక



విచ్ఛిన్నం చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు సరిచేసుకుంటూ అన్నింటినీ అధిగమించి ప్రజాప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని, మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సీడీ, క్వింటా సన్నధాన్యానికి రూ.500 బోనస్ వంటి అనేక పథకాలు ప్రజలకు అందజేస్తూ నిరుపేదల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు వెల్లువిరుస్తున్నాయన్నారు. పినపాక నియోజకవర్గంలో ఈ ఏడాదిలోనే ఏడు మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ప్రతిఒక్కరికి పార్టీలో గౌరవం దక్కుతుందన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీని గెలిపించుకుంటానని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయకేతనం ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకే కుటుంబంలా కాంగ్రెస్‌పార్టీలో అందరం కలిసి ఉంటున్నామని, కాంగ్రెస్ కుటుంబాన్ని విచ్చిన్నం చేద్దామనుకుంటే వారే చెడిపోతారన్నారు. ప్రజాప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ నాయకులపై బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఆరోపనలు చేస్తే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారిపై ఏకే47లా మాటల తూటాలు పేల్చాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగేలా పనిచేయాలని ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ముందుండాలని అన్నారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కూరపాటి సౌజన్య, వరలక్ష్మి, సామా శ్రీనివాసరెడ్డి, వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, శివసైదులు, కూచిపూడి బాబు, జీవరత్నం, అబ్దుల్లా, తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట్రావుగౌడ్, గుడిపుడి కోటేశ్వరరావు, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, కనకలక్ష్మి, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్‌రెడ్డి, బల్లెం సురేష్, శ్వేతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేక ఏఐటీయూసీపై ఆరోపణలు

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 :



ప్రతినిత్యం సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం, హక్కులను కాపాడేందుకు పనిచేస్తున్న ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ ఓర్వలేక ఆరోపణలు చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగూడెంలో సుధీర్ఘకాలం తర్వాత స్ట్రక్చర్ సమావేశాన్ని యాజమాన్యం గుర్తింపుసంఘం ఏఐటీయూసీతో నిర్వహించి కార్మికుల సమస్యలపై ఏకాభిప్రాయానికి రావడం జరిగిందన్నారు. మైనింగ్, టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్‌మెంటు ఇచ్చేందుకు అంగీకారం కుదిరిందన్నారు. ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్ల సమస్యలపై త్వరలోనే సీఅండ్ఎండీతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని హామీనివ్వడం జరిగిందన్నారు. డిస్మిస్ అయిన జేఎంఈటీలు అందరినీ తిరిగి జేఎంఈటీలు గా తీసుకునేందుకు అంగీకరించిందన్నారు. ప్రైవేటు వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడిపేందుకు అంగీకరించినట్లు తెలిపారు. క్యాంటీన్లలో కాంట్రాక్టు కార్మికులకు కూడా సౌకర్యాలు కల్పించేందుకు యాజమాన్యం ఒప్పుకుందన్నారు. మొత్తం 13 సమస్యలపై యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఎక్కువ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం హామీనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వై.రాంగోపాల్, ఆదెర్ల సురేందర్‌లు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు

- ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 : అంగవైకల్యంతో పుట్టిన దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో వివిధ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రిస్టేడియం ఆవరణలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనుషులకు తీసిపోని విధంగా అంగవైకల్యంతో పుట్టిన దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిఒక్కరు దివ్యాంగులకు చేయూత అందజేయాలని అన్నారు. దివ్యాంగులకు క్రీడాలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. తొలుత దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం బీపీ.అవినాష్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, కోఆర్డినేటర్ శ్రీనివాస్, దివ్యాంగుల పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, ప్రసాదు, సేవాసెక్రటరీ షాకీరాబేగం, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

పినపాక ప్రభాతవార్త

కేసు నమోదు చేసిన పోలీసులు. మండల పరిధిలోని ఇ బయ్యారం లో గల ఓ రైస్ మిల్ వద్ద లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు గ్రామానికి చెందిన చింత రవి (40) ఆదివారం ఇ బయ్యారం గ్రామానికి చెందిన మైత్రి వెంకటరెడ్డి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి చేసి ఆదివారం రాత్రి లారీ లోనే నిద్ర పోయారు. సోమవారం ఉదయం రవి ఎంతసేపటికి లేవక పోవడంతో తోటి లారీ డ్రైవర్లు వెళ్లి చూడగా అప్పటికే రవి మరణించినట్లు వారు తెలిపారు. ఘటన సమాచారాన్ని మృతుని బంధువులకు తెలియజేశారు. మృతుని అన్న చింత రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్ ఐ రాజకుమార్ తెలిపారు.

## మహిళలకు రక్షణ కల్పించాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 :



మహిళలకు, పిల్లలకు రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన సోమవారం సీఐటీయూ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎక్కడ చూసినా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు జరుగతున్నాయని, పనిప్రదేశాల్లో రక్షణ లేకుండా పోతుందన్నారు. మహిళలు, పిల్లలకు రక్షణ కల్పించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అందులో భాగంగానే సీఐటీయూ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సీఐటీయూ మండల నాయకురాలు శైలజ, అరుణ, విజయ, పద్మ, సరిత, మునెమ్మ, కాసులమ్మ, సారయ్య, రమాదేవి, శాంతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి

- మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 :



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలులో హెచ్‌ఎంలు, వార్డెన్లు, మధ్యాహ్న భోజన సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి స్కూలు, వసతిగృహంలో సరైన మెనూ అమలుచేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు శుభ్రమైన పద్ధతులు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, హెచ్‌ఎంలు, వార్డెన్లు, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 23ను వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించాలి

- హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 02 : సింగరేణి పుట్టినరోజు డిసెంబర్ 23ను వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించాలని హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా విద్యుత్ ఉత్పాధక రంగాల్లో కూడా ప్రవేశించి ముందుకు దూసుకెళ్తుందన్నారు. సంస్థ ఇంత అభివృద్ధి చెందేందుకు సింగరేణి కార్మికులే కీలకమని, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రత్యేకంగా కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని ఆమె కోరారు.

## నిద్య మెడికల్ అకాడమీ మెటీరియల్ పంపిణీ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

నర్సింగ్ చేసే విద్యార్థులకు హైదరాబాద్ నిద్య మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా మెటీరియల్‌ను పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలో అకాడమీ ఛైర్మన్ ఎన్ జి నాయక్ సూచనల మేరకు మెటీరియల్‌ను మేనేజర్ గాంధీ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మొట్టమొదటి సారిగా నర్సింగ్ కోర్సులకు కోచింగ్ ఇస్తున్న ఏకైక అకాడమీ నిద్య అని అన్నారు. నర్సింగ్‌కు సంబంధించిన అన్ని కోర్సులకు తక్కువ ఫీజుతో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్‌లో తమ అకాడమీకి చెందిన విద్యార్థి తెలుగు రాష్ట్రాల్లో మొదటి ర్యాంకును సాధించి సత్తా చాటిందన్నారు. వరంగల్‌లో 250, ఇల్లెందులో 230, ఖమ్మంలో 300 మందికి ఉచితంగా మెటీరియల్‌ను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ రేవతి, సభ్యులు శాలిని, గణేష్, అఖిల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌పీ ఇంఛార్జ్‌ను సన్మానించిన ఉద్యోగులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో డీజీఎం(ఈఅండ్ఎం)గా పదోన్నతి పొందిన క్రిష్టఫర్‌ను గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సీహెచ్‌పీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులు శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ క్రిష్టఫర్ మృదుస్వభావిగా పనిలో ఉద్యోగులతో కలిసిపోయి బొగ్గు రవాణాలో ఏరియాను ముందంజలో ఉండేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ తోటి అధికారులు, ఉద్యోగుల మన్ననలు పొంది రక్షణతో కూడిన బొగ్గు రవాణాకు ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నూనె శ్రీను, ముఖేష్, కిషోర్, సమ్మయ్య, శ్వేత, రైల్వే కాంట్రాక్టు కార్మికులు కొండపల్లి శ్రీనివాస్, యాకూబ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎంకు బీఆర్ఎస్ సన్మానం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందు ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను ఇల్లెందు బీఆర్ఎస్, తెబొగకాసం నాయకులు సన్మానించారు. సోమవారం జీఎం కార్యాలయంలో నాయకులు దిండిగాల రాజేందర్, సుదర్శనం రంగనాథ్, జాఫర్‌హుస్సేన్, జేకే శ్రీను, సిలివేరు సత్యనారాయణ, జబ్బార్, అబ్దుల్ నభి, వసంతరావు జీఎంను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లెందుకు పూర్వవైభవం వచ్చే విధంగా నూతన ఉపరితలగనిని త్వరగా ప్రారంభించాలని కోరారు. ఇల్లెందు ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏరియా పరిస్థితులపై జీఎంకు కూలంకుశంగా వివరించారు.

## ఆశాల సమస్యలు పరిష్కరించాలని వినతి

గుండాల, ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సర్వేల పేరుతో ఇంటింటికి తిప్పుతూ ఆశా వర్కర్లకు చెల్లించాల్సిన ఇన్సెంటీవ్‌లు, పారితోషకాలను చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా లిప్రసి సర్వేకు ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులకు సర్వే చేసిన ఇచ్చేంత వరకు సర్వే చేయమన్నారు. డిశంబర్ 4లోపు పెండింగ్‌లో ఉన్న ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ పథకాల స్కీంలలో ప్రచారాలలో ఆశా వర్కర్లను పావులుగా వాడుకుంటూ చెల్లించాల్సిన డబ్బులు మాత్రం చెల్లిచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో, సమావేశాల పేరుతో వెట్టిచాకిరి చేయించుకుని కనీసం టీఏ, డీఏలు కూడా ఇవ్వడం లేదన్నారు. అరకొర వేతనాలను ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ఇప్పటికనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ సుశీల, ఆదిలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగతంగా ధైర్యంగా ఉన్నప్పుడే లక్ష్యం సాధ్యం



గుండాల, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో లక్ష్యాన్ని అధిగమించాలంటే ముందుగా వ్యక్తి గతంగా ధైర్యంగా ఉండాలని అప్పుడే లక్ష్యం సాధ్యమవుతుందని హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. సోమవారం గుండాల జల్లా పరిషత్ పాఠశాలలో మోటివేషన్ క్లాసులను తీసుకోవడమే కాకుండా విద్యార్థులకు కథల రూపంలో జీవితంలో ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలో వివరించారు. విద్యార్థులు తమకు తామే మోటివేషన్ చేసుకుంటూ ముందుకు సాగాలని, చేసే పనిపై ప్రేమగా ఇష్టంగా చేయాలని అన్నారు. నిర్భయంగా ఎదురించి మాట్లాడటాన్ని అలవరుచుకోవాలని తెలిపారు. జీవితంలో విద్య ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నదని చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అందుకు ఉపాధ్యాయులు బోదించ పాఠ్యాంశాలపైన పట్టు సాధించాలని అన్నారు. పదవ తరగతిలో మంచి గ్రేడ్ పాయింట్లు సాధించాలని పేర్కొన్నారు. అనంతరం పది విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, పెద్దలు పాల్గొన్నారు.

## విజేతలుగా నిలిచిన కామేపల్లి ఉన్నత పాఠశాల

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు.మండల స్థాయిలో నేషనల్ మ్యాథ్స్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఎం.జశ్విత ప్రథమ, బి.హరీష్ ద్వితీయ స్థానంలో నిలిచారు రైతు వేదికలో పునరాత్పాదక ఇంధన వనరులపై నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలలో కూడా పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్‌డి పర్వీన్ ప్రథమ స్థానంలో నిలిచారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్ని పోటీలలో కూడా ప్రతిభ కనపరుస్తూ రాణిస్తూ విజయకేతనం ఎగురవేస్తున్నారు.మండల స్థాయిలో పాఠశాలకు, ఉపాధ్యాయులకు తగిన గుర్తింపును విద్యార్థులు తీసుకొస్తున్నారు.విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల తోడ్పాటుతో పోటీలలో విజేతలుగా నిలిచి వరస బహుమతులు పొందుతున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల,ఉపాధ్యాయులు ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించిన వారి ప్రతిభను ప్రశంసించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు; మంత్రి పొంగులేటి .. ఎమ్మెల్యే కోరం భరోసా..



ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, దివంగత ఊకే అబ్బయ్య కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం సోమవారం హనుమంతుల పాడులోని అబ్బయ్య స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి కష్టం వచ్చినా అధైర్య పడొద్దని, మేమంతా మీకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయ్, నరసింహారావు, ఐలయ్య, చీమల నాగరత్నమ్మ, పద్మ, స్వాతి తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు..



ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది హిందూ స్మశాన వాటికలో సోమవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అసౌకర్యం కలగకుండా స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుశావళి, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీఓ

టేకులపల్లి, ప్రభాతవా

ోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతులను, వసతి గృహాలను పరిశీలించారు, వంటగది, వంట పాత్రలను, స్టోర్ రూంలను పరిశీలించారు. ప్రైమరీ పాఠశాల ప్రత్యేకంగా పరిశీలించి ఉద్దీపాకము పుస్తకాల గురించి కొన్ని ప్రశ్నలు విద్యార్థులను అడిగారు. గణితము, ఇంగ్లీష్, బ్లాక్ బోర్డుపై రాయించడం, అడగడం చేశారు. ఉత్తమ సమాధానాలు ఇచ్చిన విద్యార్థులను చిన్న (గణితం, ఆంగ్లం) బహుమతులు (నోట్స్, పెన్స్) అందించారు. పదో తరగతిని పరిశీలించి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదో తరగతిలో హిందీ చదివించి తెలుగు లో అర్థాలు చెప్పమని అడిగారు. అన్ని విషయాలు అడిగి మంచి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటిడిఓ రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అమార్ సింగ్ పాల్గొన్నారు



## సమగ్ర ఇంటింటి సర్వేను అధికారులు పర్యవేక్షించాలి

*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పర్యవేక్షించాలని మండలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్నేని వెంకయ్య కోరారు. సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తెలంగాణ ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు ఈ సర్వే ఒక వరం లాంటిదని అన్నారు. అయితే ఈసర్వేని ప్రతిపక్ష పార్టీలు, పెత్తందారులు, అగ్రవర్ణాలు జీర్ణించుకోలేక పోతున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఈసర్వేని మండల రెవెన్యూ అధికారి సరిగ్గా పర్యవేక్షించడం లేదని ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈసర్వేని అధికారులు పర్యవేక్షించాలని కోరారు.

## జగ్గారం పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండలంలోని జగ్గారం పంచాయతీలో పర్యటించారు. ఈ క్రమంలో టిఎం గుంపులో తాటి వెంకప్ప, అదే పంచాయతీ గుర్వాయిగూడెంలో కారం అదెమ్మలు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయాలను ఎమ్మెల్యే జారె సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
మండల కేంద్రం దమ్మపేటలో గల మార్కెట్ యార్డును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం సందర్శించారు. ఈ క్రమంలో యార్డ్‌లో ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించిన జారె మార్కెట్ కమిటీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. యార్డుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని రైతులకు అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈక్రమంలో జారెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్ శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపధ్యంలో ఆయనను జారె పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధాన రహదారిలో గ్రామ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా వారిని కలుసుకొని కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ




*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం అందించే ఆహార పదార్థాలను, కిచెన్ పరిసరాలను, సరుకులను, పాఠశాల ఆవరణను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రసాదరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టన్ను పామాయిల్ ధర రూ.20,413లు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2, (ప్రభాతవార్త):*



నవంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.20,413లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే ప్రస్తుత నెలకు గాను రూ.1269లు తగ్గింది. అక్టోబర్ నెలకు గాను రూ.19,144లు ఉండగా ప్రస్తుతం టన్ను పామాయిల్ ధర పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా పామాయిల్ టన్ను ధర పెరుగుతూ వస్తుండటంతో పామాయిల్ రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
కార్తీక మాస ఆఖరిరోజు పురస్కరించుకొని భక్తులు పలువురు దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునుండే ఆలయాలకు చేరుకున్న భక్తులు దేవాలయాల్లో దీపారాధనలు చేసి పోలిపాడ్యమి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పలువురు దీపాలను నీటిలో డిడిచి పెట్టి పూజా క్రతువులను గావించారు.

## యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక




*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
టిఎస్ యుటిఎఫ్ దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన యుటిఎఫ్ మండల శాఖ 11వ మహాసభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన రాష్ట్ర కార్యదర్శి బి రాజు పాల్గొని మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఈకుబేర్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను చెల్లించాలని, 51శాతం పిట్‌మెంట్‌తో పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8న జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా ఆర్ రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ ప్రసాద్, కోశాధికారిగా బి వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా వెంకట నర్సమ్మ, సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటి సభ్యులు రాజేశ్వరరావు, ప్రసాద్, కల్యాణం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పామాయిల్ పెరుగుదలపై రైతులు హర్షం
## మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



*దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :*
టన్ను పామాయిల్ ధర రూ:20,000, వేలు పైగా పెరగడంతో పామాయిల్ రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాచారం గ్రామంలోని సొసైటీ ఛైర్మన్ ఎల్లిన రాఘవరావు నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్, పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఎల్లిన రాఘవరావు మాట్లాడారు. పామాయిల్ ధర పెరుగుదలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి చేశారని, వారి కృషితో పామాయిల్ టన్ను రూ : 20,వేల పై వరకు పెరిగిందని, పామాయిల్ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పామాయిల్ పెరుగుదలకు కృషిచేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పామాయిల్ రైతులు అభినందనలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం చమురు దిగుమతులపై సుంకం పెంచడంతోపాటు ఆయిల్ రికవరీ డేటా కూడా పెరగడంతో పామాయిల్ ధర గెలలు పెరిగాయని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు వరి ధాన్యానికి రూ : 500/బోనస్ ఇచ్చిన సందర్భంగా రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి. సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, ఎర్ర. వసంతరావు, మన్యం, అప్పారావు, కొయ్యల అచ్యుతరావు, గూడపాటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు పంచాయతీ కార్మికుల వినతి



*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల పరిధిలోని గుండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కలుసుకొని తమ గోడును వెలిబుచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రావల్సిన పెండింగ్ వేతనాలు అందేలా చూడాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారె ప్రభుత్వం దృష్టికి పంచాయతీ కార్మికుల సమస్యలు తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

*కారేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదుకోవడంతోపాటు ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు సింగరేణి మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కారేపల్లి లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు 100 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. వైరాలో వంద పడకల ఆస్పత్రి మంజూరి తో పాటు రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటుతున్న క్రమంలో సింగరేణి మండలంలో 9 కోట్ల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించినట్లు తెలిపారు పోడు రైతులకు ప్రయోజనం చేపూరి విధంగా 5000 బోర్లు నియోజకవర్గ వ్యాప్తంగా వేసినట్టు తెలిపారు




పోడు రైతుల సమస్యలన్నిటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రస్తుత ప్రభుత్వం నెలకు 7000 కోట్లకు పైగా వడ్డీ చెల్లిస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నేతలు వాస్తవాలను కప్పిపుచ్చి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంలో నిరుద్యోగ యువకులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు మెస్ ఛార్జీలు 45 శాతం పెంచినట్లు తెలిపారు. రైతుల ప్రయోజన ఆశించి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్ సర్వీసు.200 యూనిట్ల లోపు గృహ లక్ష్మీ పథకం. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసినట్టు తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 22 వేల కోట్ల రూపాయలకు పైగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా అందజేస్తుందని తెలుపుతూ రైతులకు రైతు బీమా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను పూర్తిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ కైలాస్ నేత ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి అడ్డ గో డ ఐలయ్య బానోత్ రామ్మూర్తి నాయక్ నర్సింగ్ శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు వీర ప్రతాప్ టోనీ మల్లెల నాగేశ్వరరావు కిసాన్ కేత్ అధ్యక్షులు కడియాల సుధాకర్ బానోత్ హిరాలాల్ నాగళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

*కారేపల్లి,డిసెంబర్ 2 ప్రభాతవా*

క్తాంగ్రెస్ ప్రజా పలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా వైరా ఎమ్మెల్యే కారేపల్లి మండలంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.సుమారు 9 కోట్ల రూపాయల విలువగల సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి మండలంలోని పంతుల్ నాయక్ తండా, మొట్లగూడెం,తవిశిబోడు,ే ంలకాయలపల్లి, మాణిక్యారం,ఎర్రబోడు, కొమ్ముగూడెం, గాంధీనగరం, బసవాపురం, కొత్తూరుతండా, ఆశ్రమపాఠశాలశాంతినగర్, కారేపల్లి,కస్తూరిబాపాఠశాల,అప్పాయిగూడెం,రావ ుజీతండా,పేరుపల్లి తదితర గ్రామాలలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ లు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా భావించి నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించుకుంటున్నామని అన్నారు ఇందులో భాగంగా సింగరేణి మండలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం



పెద్దపీట వేసిందని అన్నారు.వరికి మద్దతు ధరలు కల్పిస్తూ,ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ,గృహలక్ష్మి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తరతమ భేదం లేకుండా గ్రామాల్లోని అన్ని రోడ్లను విడతలవారీగా అభివృద్ధి చేసే బాధ్యత మాదని అన్నారు.పోడు రైతులకు పట్టాలిచ్చి,నీటి సౌకర్యాన్ని కల్పించి రైతులకు బాసటగా నిలిచిన ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వామని,ఈ ప్రభుత్వానికి అండదండగా ఉండి,గ్రామాలను అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గ ప్రసాద్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తి,ఇమ్మడి తిరుపతిరావు,మాజీ జెడ్పీటిసి బానోత్ దేవులా నాయక్,గూగులోత్ భీముడు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరెక్టర్లు అడ్డగోడా ఐల్లయ్య,బానోత్ హిరలాల్,జిల్లా న్యాయవిభాగం నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, మేదరి టోనీ,పెద్ద బోయిన ఉమాశంకర్,కో ఆప్షన్ సభ్యులుహనీఫ్,పొలగని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బద్రు నాయక్,పద్మ,బండారు నాగేశ్వరరావు,దూడ అర్జున్ రావు,రామ్మూర్తి,చందర్, కిసాన్ ఖేత్ కడియాల సుధాకర్,కుర్సం సత్యనారాయణ,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,చయాదేవి,నాగవేణి,మల్లెల నాగేశ్వరారావు,బోళ్ల రమేష్,నాగల్ల జగన్,షఫీ మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్,గడ్డం వెంకటేశ్వర్లు,భావసింగ్,నాగులు,బానోత్ వీరభద్రు,ఈర్య,భగవందాస్,రాందాస్,వినోద్, రాజా,మంగ్య,రంజిత్,తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు రుణం ఉన్న ప్రతి రైతుకు రణమాఫి చేయాలి

### పూసలపాడు సొసైటీ ఎదుట రైతులు నిరసన

*వైరా, డిసెంబర్02,ప్రభాతవార్త:*

రైతులందరికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎలాంటి మినహాయింపు లేకుండా రూ.2లక్షల రుణమాఫి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వరనయంలో సోమవారం వైరా మండలం పూసలపాడు సొసైటీ ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేసి సీఈవో కృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షలు రుణమాఫి పూర్తయిందని, రూ.2లక్షలు పైన ఉన్న రైతులకు తర్వాత విడతల వారీగా చేస్తామని ప్రకటించడంతో రూ.2లక్షలలోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫి కాక గందరబోళం ఒత్తిడికి గురి అవుతున్నారని అన్నారు. ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంటు పేరులో టెక్నికల్‌గా అక్షర దోషాలు ఉంటే రుణమాఫి జాబితాలో పేర్లు లేకుండా చేశారని అన్నారు. ఒక రైతు ఆధార్ నెంబర్ మరో రైతు బ్యాంకు అకౌంటు నెంబర్‌తో లింక్ చేశారని, అలాంటి రైతులకు కూడా రుణమాఫి చేయలేదని అన్నారు. ఇలాంటి టెక్నికల్ సమస్యలు పరిష్కారం చేసి వెంటనే రైతుల అకౌంటుకు రుణమాఫి సొమ్ము జమ చేయాలని కోరారు. తల్లిదండ్రులు పేరుతో పట్టాదారు పాస్ పుస్తకం ఉండి బ్యాంకులో వారి పేర్లు అప్పు ఉండి అట్టి భూమి బిడ్డలు పేరుతో బదలాయింపు జరిగితే భూమి లేదు అనే పేరుతో రుణమాఫి చేయలేదన్నారు. గత కాలంలో పహాణ నకల పైన పంట రుణాలు పొందిన రైతులకు కూడా రుణమాఫి వర్తించలేదని, రూ.2లక్షలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకులకు పైన ఉన్న



మొత్తం అప్పు చెల్లించారని అన్నారు. అనేక గ్రామాల్లో రైతులు రూ.2లక్షలలోపు బ్యాంకు రుణం ఉన్న కూడా రుణమాఫి వర్తించలేదని అంటున్నారని, ప్రభుత్వం ప్రతి రైతు బ్యాంకు అకౌంటుని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు మొక్కా గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, గాలి సాంబశివరావు, నల్లమల కోటేశ్వరరావు, రాజు, రాజారావు, ప్రేమసాగర్, జగదీష్, యనమదినద రామకృష్ణ, గుడిదె రాంబాబు, శీలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### కాంగ్రెస్ కండువా కప్పుకున్న టిఆర్ఎస్ నాయకులు

*కారేపల్లి, డిసెంబర్ 2: ప్రభాతవా*

క్తాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షితులై మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ లో చేరాయి. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సింగరేణి మండలం లో విస్తృతంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో కారేపల్లి గ్రామంలో గేటు కారేపల్లికి చెందిన భూక్య నాగార్జున, మూడు శ్రీనివాస్, పూసం ఎల్లయ్య, సపావట్ అప్పయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని అందుకే ప్రజా పాలన వచ్చి కాంగ్రెస్ లోకి చేరడం సంతోషకరమైన విషయం అన్నారు. గత పది ఏళ్లలో చేయలేని పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే చేసిందని అన్నారు. గేటుకారేపల్లి గ్రామస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని గ్రామంలో పార్టీని బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీటుకారపల్లి కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### సంత దేవాలయానికి బీరువా వితరణ

*కారేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త*

వెంకటేశ్వర స్వామి దేవస్థానం కారేపల్లి సంత నందు దేవాలయం స్వామి వారి సామాన్లు భద్రపరచుకొనుటకు చిరునోముల రామారావుహైమావతి దంపతులు 15వేల రూపాయల విలువ గల బీరువాను వితరణగా సోమవారం అందజేశారు సంత ఆలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో దంపతులను సత్కరించారు కారేపల్లి .ఈ కార్యక్రమంలో అర్చకులు ఈశ్వర్ శాస్త్రి కార్యనిర్వాణ అధికారి నల్ల మోతుల శేషయ్య జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ రాందాస్ భక్తులు పిల్లి వెంకటేశ్వర్లు చింత సుజాత తదితరులు పాల్గొన్నారు .

### గన్నవరం గ్రామంలో వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ చేసిన బహుజన అభ్యుదయ సేవా సమితి




వైరా, డిసెంబర్02,ప్రభాతవార్త: వైరా మండలం గన్నవరం గ్రామంలో వృద్ధులకు బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వరనయంలో స్వెట్టర్లు, బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ప్రస్తుతం ఎముకలు కొరికి చలి ఉన్నందున వృద్ధులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులు చూసిన బహుజన అభ్యుదయ సేవా సమితి స్పందించి స్వెట్టర్లను బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయించుకొని కమిటీ సభ్యులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఆయన అనానసరు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి మాట్లాడుతూ అభ్యుదయ సేవా సమితి ద్వారా అనేక రకాల సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రజలను చైతన్యపరిచే అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్‌కుమార్, వృద్ధులను ఉద్దేశించి మాట్లాడారు.

# అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తే సహించం

### ఎమ్మెల్యే రెండు కోట్ల యాభై లక్షలు

### రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అభివృద్ధిని చూసి అడ్డుకునే వారిని సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో గత బిఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధి పనులు ఏడాదిలో చేసి చూపించామని ఇలాంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక లేక ప్రతిపక్ష నాయకులు విమర్శించటాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తప్పుపట్టారు మండలంలోని గంగారం గ్రామంలో మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు వ్యాపారవేత్త దాసరి (మధుమోహన్ రెడ్డి మధుబాబు) గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన పనులకు సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలు మెచ్చే విధంగా పనులు చేస్తున్నారని అలాంటివారు మీ గ్రామంలో మీ మధ్య ఉంటం మీ అదృష్టంగా భావించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య దయానంద్ అన్నారుసత్తుపల్లి యంసూరు మండలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రెండు కోట్ల యాభై లక్షల రూపాయల విలువైన సిసి రోడ్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం శంకుస్థాపన చేయడం





జరిగింది ముందుగా సత్తుపల్లి మండలంలోని సత్యం పేటలో 45 లక్షల రూపాయలు విలువగల సిసి రోడ్లు గంగారంలో పాతిక లక్షల రూపాయల విలువైన కృష్టపురంలో 18 లక్షల రూపాయలు విలువైన సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం ఏంసూరు మండలంలోని వెంకటాపురం మర్లపాడు లింగపాలెం గ్రామాల్లో కోటి 20 లక్షల రూపాయలు విలువైన సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఏడాదికాలం దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా మండలంలో బొగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ వద్ద ఈనెల 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద ప్రజలకు పిలుపునిచ్చారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన దిగ్విజయంగా అందిస్తున్న సందర్భంగా మెగా ఫుడ్ పార్కులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబులు హాజరవుతున్న ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు దోమ ఆనంద్ బాబు ఎంపీడీవో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఏవో శ్రీనివాసరావు ఏవో శ్రీనివాసరావు సిడిపిఓ కనకదుర్గ విద్యుత్ శాఖ ఏఈ కావ్య ఎస్సై కవిత మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివ వేణుకాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు దొడ్డ శ్రీనివాసరావు సుబ్బారెడ్డికమల్ పాషా బత్తుల భరత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బోగస్ మాటలు ప్రచారం చేసే బి ఆర్ ఎస్ ప్రత్యర్థులకు బుద్ధి చెప్పండి:ఎమ్మెల్యే

*వేంసూర్ .డిసెంబర్ 2 ప్రభాతవార్త.*

వేంసూరు మండలం వెంకటాపురం గ్రామం లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా వెంకటాపురం గ్రామం లో 41 లక్షలు ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు కు సోమవారం సత్తుపల్లిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శంకుస్థాపన చేశారు .అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో మీ గ్రామ అభివృద్ధి కీ ఎంతో సహకారం అందించాము అని, త్వరలో రానున్న స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి అని గ్రామస్తులకు తెలియజేసారు.బిఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ,ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు. ప్రతిపక్షానికి చెంప చెల్లు మనేలా దేశ చరిత్ర లోనే 2 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు



వరకు ఉచిత కరెంటు మరియు 500 రూపాయలు కే గ్యాస్ బండ అందిస్తున్నందుకు గ్రామ, పట్టణ మహిళల్లో పండుగ వాతావరణం. రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లుతెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల. నాగేశ్వరావు , మంత్రివర్యులు పొంగులేటి. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి. డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో, పట్టణాల్లో సంబరాలు మనం అందరం చేసుకోవాలి అని ఎమ్మెల్యే డా మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో, పట్టణం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, ఎంఆర్ఒ ,ఎంపీడీఒ, ఆర్ డబ్లు ఎస్ డిఇ , పిఆర్ఎఇ , స్పెషల్ ఆఫీసర్, సిడిపిఒ , ఎస్ఐ, ఎఒ, ఎఇఒ, అంగన్వాడీ సూపర్ వైజర్, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, జెల్ది జగన్ మోహన్ రావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, మర్లపాడు మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వెంకటాపురం ఇందిరమ్మ కమిటీ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## గార్నెట్ సార్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయండి

*కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

గత 30 సంవత్సరాల నుండి కల్లూరు పరిసర ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుపై పట్టు సాధించేందుకు పలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేసి, ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపి,

తమ వంతుగా కృషిచేసిన గార్నెట్ సార్ హైబిపికు గురై మెదడులోని నరాలు చిట్లి



మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న గార్నెట్ సార్‌కి తమ వంతుగా ప్రతి ఒక్కరు సహృదయంతో ఆర్థిక సహాయం చేయాలని విద్యార్థులు, మిత్రులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష 11 వేల 16 లు విరాళం



*సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాత్ వా ర్త*

సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామానికి చెంది నబానోతు జగను భార్య ఝాన్సీ రాణిభక్తులు పెళ్లిరోజు సందర్భంగా దేవాలయ నిర్మాణానికి లక్ష 11 వేల ,116 రూపాయలు సోమవారం ఆలయ కమిటీ అందజేయడం జరిగిందిరాణి చి:నిత్య చంద్రజ పుట్టినరోజు, సందర్భంగా చి:జయ్ చంద్రశేఖర్ నాయక్ సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఈరోజు వచ్చి దేవాలయ నిర్మాణం చూసి 1,11,116 రూ.లు విరాళం దేవాలయ మహాధర్మకర్తలుగా విరాళం అందచేశారు వారిని వారి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ... ట్రస్టు సభ్యులు దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, సోమిశెట్టి శ్రీధర్ చైర్మన్, ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, రాగాల చంద్రారెడ్డి శాశ్వత చైర్మన్, రాగాల రమేష్ రెడ్డి కోశాధికారి కార్యక్రమంలో పాల్గొని దాతలను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది

## నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర నిధులు: బిజెపి

*సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాత్ వార్త*



సత్తుపల్లి నియోజకవర్గ వర్గంలో వివిధ అభివృద్ధి పనులకు సిమెంటు రోడ్ల నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ శ్రీ నంబూరు రామలింగేశ్వరరావు తెలియజేశారు ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి చిత్రపటానికి సోమవారంపాలాభిషేకం నిర్వహిం చి ఈ నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజెపి జాతీయనాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గార్లకుసత్తుపల్లి నియోజకవర్గ బిజెపి నాయకుల తరఫున నంబూరు రామలింగేశ్వరరావు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ వేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు నాయుడు రాఘవరావు సుదర్శన్ మిశ్రా మండల పట్టణ అధ్యక్షులు ఆచంట నాగ స్వామి పాలకొల్లు శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్ ఎస్.కె రహమతుల్లా సుభాని శ్రీనివాస్ గారు మాదిరాజు శ్రీనివాస్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## కల్లూరు ఇరిగేషన్ ఎస్ఈగా జి. వాసంతి

*కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త*



కల్లూరు ఇరిగేషన్ సర్కిల్ సూపరెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా జి. వాసంతి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖ అధికారులు, సిబ్బంది ఎస్ఈను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాబోయే నాలుగేళ్ళల్లో ఇళ్ళు లేని పేదవారు ఉండరు

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*



రాబోయే నాలుగేళ్ళల్లో రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదవారు ఉండరని, అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం రాత్రి గువ్వలగూడెం, కొత్తకొత్తూరు, బైరవునిపల్లి, రాయగూడెం, మంగాపురంతండా గ్రామాలలో సిసిరోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంఖుస్ధాపన చేసారు. అలాగే, లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆయన చెప్పారు. రైతుల కోసం రూ.21వేల కోట్లు రుణమాఫీ చేసామని ఆయన చెప్పారు. ఆనాడు కాంగ్రేస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.250లు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, ఎంబి స్వర్ణకుమారి, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు,





ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఆతర్వాత అభివృద్ధి పైనే దృష్టి పెట్టామని ఆయన అన్నారు. మీ దీవెనలతో మంత్రిని అయ్యానని ఆయన చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని, లేకపోతే ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. రైతును రాజు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని ప్రభుత్వమని ఆయన చెప్పారు. నేడు రైతులకు రూ.500లు బోనస్ ఇస్తున్నామని ఆయన చెప్పారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామని ఆయన అన్నారు. ఈ నెల 5వ తేదీన యాప్ ఓపెన్ చేస్తున్నామని ఆయన చెప్పారు. గడచిన ఐదేళ్ళల్లో పాలించిన ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రేస్ జిల్లా, మండల రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనరివాసరావు, పులిమి నిర్మలారెడ్డి, పులిమి వీరారెడ్డి, వేగినాటి లక్ష్మీనర్స య్య, గోళ్ళ శ్రీనివాసరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కొమ్మూరి నరేష్, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, ఎర్రబోయిన నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగపై మాలల అనుచిత వ్యాఖ్యలు హేయం

*కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :*



మందకృష్ణమాదిగపై మాలలు చేసిన అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్యగా దళిత, బహుజన ఐక్యవేదిక నాయకుడు కొమ్ము ప్రసాద్ అన్నారు. సోమ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్స రాలు సుధీర్ఘ చరిత్ర కలిగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని కించపరిచే విధంగా ఆదివారం జరిగిన మాలల సిహగర్జన మహాసభలో వక్తలు మాట్లాడడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం అంటే ఓమిటో మాలలు వివరించాలని సవాల్ విసిరారు. నిత్యం అంబే ద్కర్ వాదులమని చెప్పుకుంటున్న మాలలు తెలిపిన విధంగా రిజర్వేషన్ ఫలాలు సమానంగా పంచుకోకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో తెలపాల న్నారు. రిజర్వేషన్ ఫలాలు ఒక్కకులమే అనుభవించడం సామాజిక న్యాయ మా అని ప్రశ్నించారు. అంబేద్కర్ చెప్పిన విధంగా సామాజిక న్యాయం అంటే అట్టడుగున ఉన్న కులాలు కూడా ఫలాలు అందాలనేదే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎమ్మార్పీఎస్ గత 30 ఏండ్లుగా నిర్వహించిన సభలు, బహిరంగ సభలలో మందకృష్ణమాదిగ ఏనాడైనా మాలలను మాసోదర వర్గం అనే సంబోధించారు తప్ప ఎప్పుడూ అనుచితంగా మాట్లాడలేదని గుర్తు చేశారు. అలాంటిది నిన్న జరిగిన సింహగర్జన సభలో మాలలు అత్యంత దుర్మార్గమైన భాష వాడారని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాలని, మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. వికలాంగుల హక్కుల పోరాటసమితి జిల్లా కార్యదర్శి ఇరుగు రంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన పోరాటాల ఫలితమే నేటి ఆరోగ్యశ్రీ అన్నారు. పింఛన్ సాధించిన గొప్ప దార్శనికుడు అని అన్నారు. మందకృష్ణమాదిగపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాటసమితి కూసుమంచి మండల అధ్యక్షుడు టీ మల్లిఖార్జున్, కార్యదర్శి ఎన్ గోపి, సంఘ నాయకులు జే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఉద్యోగులు నిరసన



*నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేసి పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నేలకొండపల్లి లోని మండల మానవ వనరుల కేంద్రం (ఎంఇవో ఆఫీస్) ముందు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసారు. అనంతరం స్ధానిక ఎంఇవో బి.చలపతిరావుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ గ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు. గత ఏడాది క్రితం సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళనలు చేస్తున్న సమయంలో అప్పటి పిసిసి అధ్యక్షుడు హోదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాము అధికారం లోకి రాగానే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యల పరిష్కారం చేయకపోతే డిసెంబర్ మొదటి వారంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమార్సీ నుండి మండల స్ధాయి ఉద్యోగులు, కాప్లెక్స్ ఉద్యోగులు, పాఠశాల స్ధాయి ఒప్పంద ఉద్యోగులు సాంభశివరావు, పుష్కర్‌కుమార్, ప్రసాద్ వెంకటేశ్వర్లు, అనిత, షేక్.నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేటి బిజేపి బైక్ ర్యాలీని జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఆరవైఆరు మోసాలకు నిరసనగా ఈ నెల 3వ తేదీన మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు నిర్వహించనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తప్పుడు వాగ్దానాలు, మోసపూరిత మాటలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం వలన ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ మోసపూరిత విధానాలకు నిరసనగా బిజేపి చేపట్టిన బైక్ ర్యాలీలో బిజేపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపినాయకులు భవనాసి దుర్గారావు, కళ్యాణపు నాగేశ్వర రావు, తోగాటి నాగాచారీ, కొండ హర్ష, గెల్లా నాగసాయి పాల్గొన్నారు.

## గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం

*నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ



దివ్యమూర్తికి సోమవారం ఖమ్మం నందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఈ సన్మానం చేసినట్లు నేరెళ్ళ శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. తనకు ఈ సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి చెప్పారు. ఇప్పటి వరకు తనకు 85 చోట్ల సన్మానం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మై కంపూటర్స్ అధినేత బూర సైదారావుగౌడ్, అడ్వకేట్ తాళ్ళ వెంకటనారాయణ, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి వితరణ

*వైరా, డిసెంబర్02,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో పనితి లక్ష్మిరాయి, రవళి మహిళలకు వైరా లయన్స్ కంటి



ఆసుపత్రి నందు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా తోపుడు బండ్లను(పుష్కార్ట్స్) సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రూ 500 కోట్లతో రఘునాధపాలెం మండలం అభివృద్ధి**

**సంక్రాంతి రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన**

**66 కోట్లతో 36 చెరువులు నింపేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం రూపకల్పన**

**ఆయిల్ పామ్ పంటతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం**

**రఘునాథపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**రఘునాధపాలెం డిసెంబర్ 2 ప్రభాతవార్త**

రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, రఘునాథపాలెం మండలంను రూ 500 కోట్లతో అభివృద్ధి చేసేందుకు స్వీకారం చుట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్ల, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. రైతాంగం, పేద ప్రజల కోసం భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఖమ్మం జిల్లాలో ముందు సాగునీరు, తరువాత రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధికి బాధ్యత తీసుకొని, మన ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఖమ్మం జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన చెరువుల పునరుద్ధరణ, ఎత్తిపోతల పథకం, కాలువల నిర్మాణం చేశామని, చివరకు గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తే తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ను ఒప్పించి పెండింగ్ పంపు పనులు పూర్తి చేసి ఎత్తిపోతలను ప్రారంభించామని, కాలువలు నిర్మించాల్సి అవసరం ఉందని అన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు బుగ్గ కాలువ పనులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కాంట్రాక్టర్లు చేయలేకపోయారని మంత్రి తుమ్మల తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న చెరువులు త్వరగా నింపేందుకు సాగర్ నీళ్లను అత్యవసరంగా తీసుకొని రావాలని 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం శ్రీకారం చుట్టామని, దీని వల్ల 36 చెరువులు నింపేటట్లు రూపకల్పన చేయడం జరిగిందని, ప్రజలు సహకరిస్తే సంక్రాంతి నాటికి పనులకు శంకుస్థాపన చేస్తామని, వేసవి పూర్తయ్యే లోపు ప్రాజెక్టు పూర్తి చేసి చెరువుల నింపే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మండలంలోని అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల్లో మౌళిక వస్తువుల కల్పన, ప్రతి ఇంటికి మంచి నీరు, సాగు నీటి వసతి కల్పిస్తున్నామని అన్నారు. మండలంలో రైతులతో చర్చించి పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, ఆయిల్ పామ్ పంటకు కోతులు, అకాల వర్షాల వంటి అనేక సమస్యలు ఉండవని, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకతవకలు పాల్పడవద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, మంచుకొండ గ్రామంలో కోటి 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని నాణ్యతతో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే మన దగ్గర మెరుగైన రోడ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి దీపాలను గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనవసరంగా పెద్ద వీధి దీపాలు పెడితే పంచాయతీ నిధులు వృధా అవుతాయని అన్నారు. గ్రామాలకు ప్రాధాన్యతగా అవసరమైన అంశాలను గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయించాలని తెలిపారు. పన్నుల నుండి అవసరం ఉన్న పనులను ముందు వరుసలో చేపట్టాలని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మంచుకొండ మాజీ సర్పంచ్ దీప్లా విజయ, పువ్వాడ నగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, శివాయిగూడెం కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వచ్చినటువంటి వినుతులన్నిటిని త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించడం జరిగినది. గాంధీ చౌక్ నుంచి ఒకరు కటింగ్ షాపుల వాళ్ళు కటింగ్ చేసిన తర్వాత వచ్చేటటువంటి వెంట్రుకలను రోడ్డు మీదకి వేస్తున్నారు గాంధీ చౌక్ లో ఉన్న కటింగ్ షాపులు వాళ్ళు అందరూ ఇలానే చేస్తున్నారని చెప్పగా, సానిటరీ సూపర్వైజర్ ఆ షాపులు వాళ్ల దగ్గరికి వెళ్లి చూసి వారికి నోటీసులు ఇచ్చి జరిమానా విధించాలని అన్నారు కమిషనర్ ఆదేశించారు. 21 డివిజన్ నుంచి ఒక ఇంటి యజమాని వారి ఇంటి దగ్గరలో నీరు పోకుండా కాల్వ స్టక్ అయిందని కంప్లైంట్ ఇవ్వగా తక్షణమే పరిష్కరించాలని సానిటరీ సూపర్వైజర్ గారికి చెప్పడం జరిగినది వివిధ డిపార్ట్మెంట్ వచ్చినటువంటి కంప్లైంట్స్ ని కూడా ఆ సంబంధిత అధికారులకు ఇచ్చి త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు

## డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన అసత్య ఆరోపణలు హాస్యాస్పదం

**బూర్గంపహాడ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్రంలో గురుకులాల మాజీ కార్యదర్శి డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ (ఐ పి యస్) పై రాష్ట్ర మంత్రులు ,కాంగ్రెస్ నాయకులు అవగాహన రాహిత్యంతో రాజకీయ ప్రయోజనాల కోసం నిందారోపణలు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ నాయకులు కే వి రమణ అన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు నిజాలు ఎక్కడ తెలుస్తాయోనని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందని ఎద్దేవా చేశారు . గురుకులాలలో నాణ్యత లేని నాసిరకమైన బోజనం తిని అనారోగ్యం పాలై విద్యార్థులు చనిపోతుంటే సమస్య పరిష్కారం దిశగా ఆలోచించాల్సింది మరిచి ఆర్ఎస్పి మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పించుకోవాలని మంత్రులు ఎమ్మెల్యేలు చూస్తున్నారని అన్నారు. ప్రజలు, రాజకీయ మేధావులు గమనిస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వం లోపాలు ఎక్కడ బయట పడతయో అనే భయంతో ఆరోపణ చేస్తున్నారని పేర్కొన్నారు.

# పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**టేకులపల్లిలో 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల శంకుస్థాపనలు**

**మండలంలోని పలు సమస్యలపై మంత్రికి వినతులు**

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య కుటుంబాన్ని పరామర్శ**

**ర్త్రాష రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టేకులపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద ప్రజలకు రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగ్యాతండా, కుంటల్ల, ఎర్రయిగూడెం, ఒడ్డుగూడెం, సంపత్‌నగర్, గ్రామాల్లో సోమవారం 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్లను నిర్మాణాలు చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.సింగ్యాతండా నుంచి గొల్లగూడెం 2.2 కిలో మీటర్లు రహదారి, ఎర్రాయిగూడెం నుంచి చింతలకట్ట గ్రామం, దాసుతండా నుంచి ఎర్రబోడు 3.8 కీలో మీటర్లు, రహదారి పనులకు, ఒడ్డుగూడెం నుంచి పెద్ద చర్లపల్లి గ్రామం వరకు, గంగారం నుంచి ఉలవచెలక గ్రామం వరకు నిర్మించనున్న బీటి రోడ్ల శంకుస్థాపనలు చేశారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ....శంకుస్థాపన చేసి రోడ్లు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడుతామని అన్నారు. అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మొదటి విడత స్థలం ఉండి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్తోమత లేని పేదవారందరికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో సంక్రాంతి వరకు రైతు భరోసాను ప్రభుత్వం అదించనున్నదని తెలిపారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య కుంటుంబాన్ని పరామర్శించి కుంటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. టేకులపల్లి మండలంలోని పెట్రాం చెలక గ్రామస్తులు వద్ద ఆగి మాట్లాడారు..టేకులపల్లి నుంచి పెట్రాంచెలక రహదారి నూతనంగా నిర్మించాలని, దుమ్ముధూళితో ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి కోరారు. సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. టేకులపల్లి మండలంలోని గంగారం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,వసతి గృహంలో వంటాశాల, విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని హెచ్ఎంను ఆదేశించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు బెడ్లు, సౌకర్యాలను పరిశీలించాని అధికారులను ఆదేశించారు. మండలంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వద్ద నుంచి ధరఖాస్తులను తీసుకోని సంభదిత అధికారులను పరిష్కారించాలని ఆదేశించారు.పెగళ్ళపాడు గ్రామ పంచాయతిలో నూతనంగా నిర్మించిన బిడ్జిను ప్రారంభోత్సవం చేశారు. పెగళ్ళపాడు గ్రామపంచాతీలోని అంగాన్వాడీ పాఠశాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తనిఖీ చేసి వసతులను అడిగి తెసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యశాఖఅధికారి భాస్కర్, మిషిన్ భగిరథ ఈఈ తిరుమలేష్, నళిని, మహిళ సంక్షేమ శాఖ అధికారి లెనిన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, భూక్య దళ్‌సింగ్ నాయక్, ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు భూక్య దేవానాయక్, ఏలురి కోటేశ్వరరావు, ఇస్లావత్ రెడ్యానాయక్, పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఐఏఎల్ ప్రధాన కార్యదర్శిగా

# ఎలమోలు ఉదయభాస్కరరావు ఎన్నిక

## - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఐఏ ఎల్ లో సముచిత స్థానం









*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎస్ ప్రధాన కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎలమోలు ఉదయ భాస్కర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . హనుమకొండ జిల్లాలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్( ఐఏ ఎల్ )రెండవ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లాకు చెందిన బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షుడిగా ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎలమోలు ఉదయ భాస్కరరావు ప్రధాన కార్యదర్శి గాను,భాగం మాధవరావు సహాయ కార్యదర్శిగా, మునిగడప వెంకటేశ్వర్లు, ఉప్పు శెట్టి సునీల్ లను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.3 ఉపాధ్యక్షులు ,ఇద్దరు సహాయ కార్యదర్శులు, 12 మంది ని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఎలమోలు ఉదయ్ భాస్కరరావు విద్యార్థి దశ నుండే కమ్యూనిజం భావాలతో విద్యార్థి ఉద్యమాలపై అనేక పోరాటాలు చేశారని, న్యాయవాద పట్ట పొందిన అనంతరం ప్రస్తుత శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావుగారి సహచరుడిగా కొత్తగూడెంలో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1980 నుండి కొత్తగూడెం కోర్టులో 44 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిని చేపట్టి వేలాదిమంది పేద, మధ్యతరగతి, పార్టీ కార్యకర్తలకు న్యాయాన్ని అందించి ప్రజల ఆధారాభిమానాన్ని చురగొన్నారని వారు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, భద్రాద్రి జిల్లా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఐఏ ఎల్ లో నలుగురికి స్థానం కల్పించడం పట్ల ఈరోజు కొత్తగూడెం కోర్టులో పలువురు హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం కోర్టులో తరువాత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు, సాదిక్ పాషా దూదిపాల రవికుమార్, నల్లమల్ల ప్రతిభ, ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు

## కామేపల్లిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

*కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

కామేపల్లి ఇమ్మానుయేల్ చర్చిలో గ్రాండ్ సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.2రోజుల పాటు విజయవంతంగా ఆశీర్వాద పండుగలు నిర్వహించి 3వ,రోజు పండుగ వాతావరణంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.పాస్టర్ పవన్‌ఫాల్ ఆధ్వర్యంలో కామేపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్, కేటీయుపీఎఫ్ ప్రార్దన సహకారంతో సంఘస్తులు,సంఘ పెద్దలు,యవనస్తుల భాగస్వామ్యంతో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకలలో విజయవాడకు చెందిన ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ రెవ.డా॥ ప్రభాకర్,ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ కేటీయుపిఎఫ్ ప్రెసిడెంట్ ఎన్.విజయరాజు, తాడేపల్లికి చెందిన రెవ.డా॥వి.ఇమ్మానియేల్, ఖమ్మం కేటీయుపిఎఫ్ ఫౌండర్ ఫాస్టర్ పిజెహెచ్ రావులు అతిథులుగా హాజరై క్రీస్తు సందేశాన్ని క్రైస్తవ సోదరులకు ఇచ్చి సెమీ క్రిస్మస్ వేడుకల విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా ఆర్కెస్ట్రా రాజు బ్రదర్స్ మృద మధుర సంగీత గానాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.క్యాండిల్ లైట్ సర్వీస్ అందరిని అలరింపజేసింది.భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.క్రైస్తవ సోదరులువిరివిగా వేడుకలలో పాల్గొన్నారు.

## టూటౌన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రెహమాన్ సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్, ఇన్వెస్టిగేషన్ కేసుల యొక్క పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ సిబ్బంది యొక్క పనితీరు ని పరీక్షించారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ని ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బాధితులకి తగు న్యాయం జరిగే విధంగా చట్ట ప్రకారంగా వ్యవహరించమని సిబ్బంది అందరికీ తగు సూచనలు చేస్తూ, అదే విధంగా ఇన్వెస్టిగేషన్లో టెక్నాలజీని వాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా పూర్తి చేయాలని తగు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా సిబ్బంది పరేడ్, వారి యొక్క కిట్ ఇన్స్పెక్షన్ కూడా చేయడం జరిగింది. అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, నేరాల నియంత్రణ, పోలీస్ పెట్రోలింగ్, డయల్ 100 రెస్పాన్స్, మహిళలపై జరిగే నేరాల నియంత్రణ, రోడ్డు యాక్సిడెంట్స్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకునుటకు, గంజాయి నియంత్రణ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ చూపమని ఎస్.హెచ్.ఓ గారికి తగు సూచనలు చేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలో వేపలగడ్డ గ్రామంలో రైతులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ వేపలగడ్డలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల ... ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలకు మేరకు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేసి బ్యాంక్ అకౌంట్ లో 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసినటువంటి ఘనత రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు .గత సంవత్సర కాలంగా ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను ఒకదాని తర్వాత ఒకటి పూర్తి చేసుకుంటూ మహిళలకి ఉచితంగా బస్సు సర్వీసు .200 యూనిట్లలో పేద ప్రజలందరికీ కూడా ఉచిత కరెంటు ,మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ , సన్న వరి ధాన్యానికి 500 రూపాయలు ,వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి



ఇచ్చిన మాటలు నిలబెట్టుకున్నారు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి ప్రజలందరూ తరపున ధన్యవాదాలు తెలియజేశారు .రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ పది రోజులు అన్ని గ్రామాలలో కూడా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాములు, సొసైటీ డైరెక్టర్ హనుమంతరావు, సుజాతనగర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి శేఖర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఇంకా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మండలా నియోజవర్గ స్థాయి నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## తప్పుడు ధృవపత్రాలతో దరఖాస్తు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

జీవో నెంబర్ 76 ద్వారా తప్పుడు ధృవపత్రాలతో ఇంటి పట్టాలకు దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు రద్దు చేసి చేతులు దులుపు కోవడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇల్లు ఉండి యాజమాన్య హక్కు లేని వారి కోసం ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 76 ద్వారా అక్రమ పద్ధతిలో రైతు బజార్ స్థలాన్ని దోపిడీకి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు రెవిన్యూ అధికారులు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో గత నెల 23వ తేదీన హైదరాబాద్ లోని జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో ప్రజావాణీలో ఫిర్యాదు చేయడంతో అక్కడి నుండి కలెక్టర్ కు కలెక్టర్ నుండి తహసీల్దార్ కు సిఫారసు చేయగా 30వ తేదిన అట్టి దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొత్తగూడెం నడిబొడ్డున సుమారు 10 కోట్ల రూపాయల విలువైన రైతు బజార్ స్థలాన్ని కొందరి పేర్ల మీద, అదేవిదంగా గాజులరాజం బస్తీలో సుమారు 2కోట్ల రూపాయల విలువైన భూమిని ఓ వ్యక్తి పేరుతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, ఇళ్ళు లేని ప్రాంతంలో ఇల్లులు వున్నట్టు తప్పుడు దృవపత్రాలు సృష్టించి,ఆస్థలాలను వేరే వారి వద్ద కొనుగోలు చేసినట్టు నఖిలి పత్రాలు సృష్టించరాని ఇంత తతంగం నడిపినా వారిపై,వారికి సహకరించిన వారిపై రెవిన్యూ అధికారులు పోలీస్ వారికి ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,సాయి,మాలోతు వీరు నాయక్, వంగా రవిశంకర్,ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వర్గానికి ఎల్లప్పుడు ఎర్రజెండానే అండ...

### - ఏఐటీయూసీనే శ్రామిక జీవులకు భరోసా

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

నాడు, నేడు కార్మికవర్గానికి ఎర్ర జెండానే అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అండగా ఉండబోతోందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పెద్ద బజార్ హమాలీ కార్మికుల సిపిఐ 2025 సభ్యత్వ పునరుద్ధరణ రుసుమును సోమవారం పెద్దబజారులో జరిగిన సమావేశం సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు తమ సమస్యల పరిస్కారంకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న హమాలీ కార్మికులు పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికుల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించాలని అసంఘటిత కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తుంటే కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. హమాలీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములై సమగ్ర సంక్షేమ చట్టం, చట్టబద్ధ హక్కులు సాదించుకువలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగిలి, జగదీష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య వర్ధంతి సభను విజయవంతం చేయండి

*జూలూరుపాడు, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



ఈనెల 4వ తారీఖున హైదరాబాద్ హైటెక్స్ లో జరగబోవు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, తమిళనాడు మాజీ గవర్నర్ ఆర్యవైశ్య పితామహుడు మన అందరి ఆరాధ్య నాయకుడు కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ కొదుమూరు కోటేశ్వరరావు అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు వేలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేసి ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుకోవాలని కోరారు

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో జూలూరుపాడు విద్యార్థికి ద్వితీయ స్థానం

*జూలూరుపాడు, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



జిల్లా విద్యాశిక్షణ కేంద్రం (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని) నందు జరిగినది. స్థానిక జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జిల్లాస్థాయి పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థి పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలో చొప్పకట్ల హరింద్రనాథ వార్ధేయ అనే పదవ తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుపొందడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గెలుపొందినటువంటి విద్యార్థి, అందుకు ఎంతో కృషి చేసినటువంటి ఉపాధ్యాయురాలు/ గైడ్ టీచర్ సురపనేని శాంత కుమారిని అభినందించడం జరిగింది.

## మంత్రి పర్యటనలో పాల్గొన్న కొత్వాల



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం పరిధిలో సోమవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ లతో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు రెండవ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే కుంగ్ఫూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. విద్యార్థులు అఖిఇల్, శశిక్ సాయి, కేతన, అద్రిత, హాస్విత, ఆన్యశ్రీ, గుల్షన్ పాషా, ఈక్షిత్, నవనీత్, పూజితా సాయి, కార్తికేయ, నిత్యేన్, సిద్ధాంత్, జ్ఞానేశ్వరిలు పాల్గొని 5 బంగారు పతకాలు, 6 వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల పై పెరుగుతున్న హింసను అరికట్టాలి



*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

మహిళలు, బాలికలపై పెరుగుతున్న హింసను అరిట్టాలని, మహిళలకు పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలనిసెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఏవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా



శ్రామిక మహిళ పద్మ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ... దేశంలో మహిళలు పిల్లలపై పెరుగుతున్న హింస ను వివక్షను చూసి భారతదేశంలోనే పురు షులు మహిళలతో సహా యావత్ కార్మిక వర్గం భయందోళన చెందుతున్నారని మహిళలపై అన్ని రకాల వివక్ష హింసను అంతం చేయడానికి పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ పిట్టల అర్జున్ సిఐటియు జిల్లా నాయకులు భూక్య రమేష్ మధు శ్రామిక మహిళా జిల్లా నాయకులు వెంకటమ్మ నజ్మా మరియా అనసూయ రమణ స్వరూప నిరోషా అలివేలు ఫాతిమా కుమారి లక్ష్మి జ్యోతి యశోద తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని హెచ్ఎం, ఎం. జ్యోతిరాణి సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని ఈరోజు టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగం యొక్క ప్రాధాన్యత గురించివిశదీకరించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం, ఎం. జ్యోతిరాణి టీచర్లు జర్పుల పద్మ, నీరజ షారోన్, ఎండిఎం వర్కర్లు సరోజ, పార్వతి పాల్గొన్నారు.

## రాసూరి శంకర్‌కు కార్మికరత్న అవార్డు - ఆహ్వాన పత్రాన్ని అందుకున్న రాసూరి



*రుద్రంపూర్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

కార్మిక నాయకులు రాసూరి శంకర్‌కి అత్యంత ప్రతిష్టాత్మక "కార్మిక రత్న" జాతీయ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించింది. ఈ మేరకు కొత్తగూడేనికి చెందిన సింగరేణి కార్మికులు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాసూరి శంకర్‌కు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని నాచారంలో గల బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఆహ్వాన పత్రాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. డిసెంబర్ 15వ తేదీ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ ఐదవ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా కార్మిక రత్న జాతీయ అవార్డును శంకర్ కి అందజేయునట్లు ఆయన తెలిపారు. శంకర్ కు ఈ అవార్డు అందజేసిన వారిలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారితో పాటు తెలంగాణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు మరియు అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి మరియు శంకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో మొక్కల రాజశేఖర్ ని ఆదర్శంగా తీసుకోవాలి



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

సింగరేణి ఉద్యోగి మొక్కల రాజశేఖర్ ప్రకృతి హరిత దీక్షను చేపట్టి , ప్రతీ రోజూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించి నేటి తో 1616 రోజులు పూర్తి చేసుకుని , మా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటించడం చాలా ఆనందంగా ఉందని, మొక్కల రాజశేఖర్ దృఢ సంకల్పంతో చేపట్టిన ఈ హరిత దీక్షలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ అన్నారు. ముఖ్యంగా పారిశ్రామికంగా దినదిన అభివృద్ధి చెందుతున్న మన కొత్తగూడెం జిల్లాలో అనేక పరిశ్రమల వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినడం, విపరీతంగా



కాలుష్యం పెరగడం వల్ల మనుషుల యొక్క ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ఎన్నో జీవరాసులు పూర్తిగా అంతరించి పోయే పరిస్థితి వచ్చిందన్నారు. మనుషుల యొక్క ప్రాణాలు, జీవరాశులను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలని నాటి సంరక్షించాలని, భావితరాలకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమానం అదే అని, మొక్కల రాజశేఖర్ చేపట్టిన ప్రకృతి హరిత దీక్ష కార్యక్రమాలను కొనియాడుతూ మన్ కి బాత్ కార్యక్రమంలో స్వయంగా మన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు వారిని అభినందించడం మన జిల్లా కే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో హరిత దీక్ష ముఖ్య సలహాదారులు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉపాద్యాయుడు షేక్ దస్తగిరి , కార్యదర్శి సామాజిక కార్యకర్త లగడపాటి రమేష్ , జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు , శ్యామ్ , నాగరాజు , ఎస్పి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పశువైద్యసేవలను రైతులు వినియోగించుకోవాలి

**-పశువైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పశువైద్యశిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశువైద్య సేవలు రైతులకు మరింత చేరువగా అందించేందుకు ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. పి.వి.నర్సింహారావు పశువైద్యవిద్యాలయం మామునూరు వరంగల్ జిల్లా, పశుసంవర్ధక శాఖ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడు రోజుల పాటు ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహణలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు, రామకృష్ణాపురం గ్రామాల్లో అధికారులు పశువైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ పశువైద్యశిబిరాన్ని చిన్నబండిరేవు గ్రామంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో నిష్ణాతులైన పశువైద్య కళాశాల అధ్యాపకులు, పశువైద్యాధికారులు పాల్గొననున్నారని రైతులు తమ పశువులను శిబిరానికి తీసుకుని ఉచితంగా చికిత్సలు చేయించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రైతులు పశువుల ఆరోగ్యం, పోషణలపై తీసుకోవాల్సిన పద్ధతులను వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో 25 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల చికిత్స, 35 పశువులకు సూడి నిర్ధారణ పరీక్షలు, 359 పశువులకు సాధారణ వైద్యం, మూడు పశువులకు శస్త్ర చికిత్స నిర్వహించారు. 150 కోళ్ళకు చికిత్సలు అందించారు. పశువైద్యకళాశాల బృందం డా.అమృత్‌సువార్, డా.సురేష్, డా.లత, డా.అశోక్, డా.హనుమంతరావు, డా.అలెగ్జాండర్, డా.వంశీకృష్ణ, డా.రాజశ్రీ, డా.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ భద్రాద్రి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డా.మల్లయ్య, డా.ఠాగూర్, డా.బట్టులాల్, సుధారాణి, సంతోష్, డా.రాజేందర్, పశువైద్యబృందం, రైతులు పాల్గొన్నారు.

## కుమ్మరికుంట్ల చిన్నగోపయ్య మృతదేహానికి నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల చిన్నగోపయ్య(70) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సీపీయం పార్టీలో పనిచేసి ప్రజాపోరాటంలో ముందుండి ప్రజల కోసం పనిచేసిన నాయకుడు గోపయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బొల్లి సూర్యచంద్రరావు, బొల్లి సత్యనారాయణ, పలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్యాలహారం బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి వారికి రూ.4లక్షల విలువ గల ముత్యాల హారాన్ని హైదరాబాద్‌కు చెందిన దీపక్ అందించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన ఈయన హారాన్ని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి ఏ.శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావులకు అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## సాయినాథుడిని దర్శించుకున్న ఐటీడీఏ పీఓ దంపతులు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరాన్ని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సతి సమేతంగా దర్శించుకున్నారు. పీవో సతీమణి పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీ సాయిబాబా వారి మందిరాన్ని సందర్శించినట్లు అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పీవో దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అర్చన అనంతరం శాలువాతో సన్మానించి బాబా వారి మెమెంటోను అందజేశారు. ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాసవరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు న్యాయం చేయాలి

**-పర్ణశాలలో చిరువ్యాపారులకు షాపులను కేటాయించాలని**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో దేవాలయ పరిసర ప్రాంతంలో చిరువ్యాపారం చేసుకుంటూ 30 సంవత్సరాలుగా జీవిస్తున్న వారికి న్యాయం చేయాలని పర్ణశాలలో నిర్మించే షాపులను వారికే కేటాయించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ తడికల శివకుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... చిరువ్యాపారం చేసుకుని జీవిస్తున్న పేద వ్యాపారస్తులకు పర్ణశాలలో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్‌లో బదులు కేటాయించి న్యాయం చేయాలని, వారి పేర్లను కూడా అధికారులు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్, నాయకులు కొప్పుల నారాయణ, తిరుపతమ్మ, వెంకటరమణ, సరోజిని, వీరమ్మ, ఈశ్వరమ్మ, చిన్నమ్మ, నీలం అనిత, చిట్టెమ్మ, నర్సమ్మ, జయమ్మ, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిన్నఅరుణాచలం క్షేత్రంలో హుండీ లెక్కింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో దేవాలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం ఉందని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని హుండీలో వేసిన విరాళాలను లెక్కింపు చేస్తున్నట్లు, ఏదైనా సేవా సమితి నుంచి ఐడీ కార్డు ఉన్న సేవకులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, హుండీ లెక్కించే సేవకులు మంగళవారం సాయంత్రం 3.30 గంటలకు ఆలయానికి చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## గంగోలు చెరువు కరకట్టపై ఉన్న పిచ్చిమొక్కలు తొలగింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న గంగోలు చెరువు కరకట్టపై ఉన్న పిచ్చిమొక్కలను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. కరకట్టపై ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి సుమారు కిలోమీటర్ మేర ఉన్న కరకట్టపై పాదచారులు నడవడానికి సౌకర్యంగా ఉండేలా శుభ్రపరిచి చదును చేశారు. అలాగే రైతులు కూడా తమ పంట పొలాలకు వెళ్ళేందుకు వీలుగా రహదారిని శుభ్రపరిచారు. లక్ష్మీనగరంలో ఏకలవ్య ఆశ్రమ పాఠశాల ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న నీటినిల్వను తొలగించి ట్రాక్టర్లు, జేసీబీల ద్వారా శుభ్రపరిచారు. గ్రావెల్‌తో నీటి నిల్వ లేకుండా పూడ్పించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ తీసుకున్న ఈ చొరవ పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్‌బాబు, పోలీసు సిబ్బంది, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ టవర్ ను దగ్ధం చేసిన మావోయిస్టులు

**-పిఎల్ జిఏ వారోత్సవాల వేళ సంఘటన**

చర్ల, ప్రభాతవార్త :



సీపీఐ (మావోయిస్టు) వారోత్సవాల ప్రారంభం రోజున చత్తీస్‌గఢ్ లో మావోయిస్టులు అలజడి చేసారు. సోమవారం బీజాపూర్ జిల్లా తొయ్యార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోర్మట్ లో కేంద్ర ప్రభుత్వం యూనివర్సల్ ఆబ్లికేషన్ ఫండ్ తో ఆదివాసీ గ్రామాలలో కమ్యూనికేషన్ సేవలు అందించేందుకు ఇటీవల నిర్మించిన ఓ ప్రైవేట్ టవర్ ను ఆదివారం మావోయిస్టులు దగ్ధం చేసారు.సెల్ టవర్ జనరేటర్ కంట్రోల్ రూమ్ కు పెద్దపెద్ద కర్రలను పేర్చి నిప్పుపెట్టారు.దీంతో సేవలు నిలిచిపోయాయి.ఘటన ప్రాంతంలో పిఎల్ జి ఏ వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ పేరిట కరపత్రాలు వేసారు.కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భద్రాద్రి రామయ్యను అధిక సంఖ్యలో దర్శించిన భక్తజనం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో భద్రగిరి కిక్కిరిసింది. గత నెల రోజుల నుండి కార్తీక మాసం సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా సోమవారం పోలిపాడ్యమి కావడంతో స్వామి వారిని అధికసంఖ్య లో భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. తెల్లవారుజాము నుండే పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి తదుపరి గోదావరి లో దీపాలు వదిలి పోలీ కథను చెప్పించుకొని పూజలు ఆచరించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అదేవిధంగా అన్నప్రాసదాన్ని కూడా స్వీకరించారు.

# మానుకోటను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా మార్చాలి

**-జిల్లా అధనపు కలెక్టర్**

**లెనిన్ వత్సవ్‌టోప్పో**



*మహబూబాబాద్,డిసెంబర్2,(ప్రభాతవార్త):* మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా మార్చడంలో యువత పాత్ర కీలమమని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పో అన్నారు. ప్రపంచ ఎయిడ్స్‌డేను పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించగా సీనియర్ సివిల్ జడ్జి సురేష్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి గ్రస్తులందరు క్రమం తప్పకుండా వాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వివరించారు. హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్‌యంఒ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రాం అధికారులు విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీల, టిఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సురేందర్, కొప్పు ప్రసాద్, సారయ్య, రమేష్, శాంతరాజ్, విహన్, కెవి రాజు, గీత, ఎల్లయ్య, వాల్య, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, నీలిమ, శ్వేత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తలలో నిజాలు మాత్రమే రాయాలి

**మీడియా అంటే మాకు ఎంతో గౌరవం**

**ఆదివాసి సంఘా నాయకులు**

*పినపాక (ప్రభాత వార్త, డిసెంబర్ 2.*



ఏజెన్సీ మండలాల అభివృద్ధికి పాటుపడే అధికారుల విధులకు ఎవ్వరు ఆటంకం కలిగించవద్దని అధికారులు తప్పు చేస్తే నిజనిర్ధారణ తెలుసుకున్న తర్వాతే వార్తలు రాయాలని మండల ఆదివాసి సంఘ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయం నుంచి సోమవారం ఆదివాసి గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ అధికారులపై తప్పుడు ప్రచారాలు చేసిన మీడియా ప్రతినిధి ప్రవర్తన మార్చుకోవాలని, న్యాయపరంగా పనిచేసే అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని,వార్త రాసే ముందు ఆ అధికారుల వివరణ, నిజా నిజాలు పూర్తిగా తెలుసుకొని పూర్తి ఆధారాలతో రాసే ప్రయత్నం చేయాలని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు అన్నారు. అధికారులపై నిరాధారణమైన వార్తలు రాయడం వలన మండల అభివృద్ధి కుంటుపడుతుందని వారు అన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మండలంలో విధులు నిర్వహించడానికి అధికారులు రావాలంటే సంకోచిస్తరన్నారు. మండల అభివృద్ధికి అధికారులు,ప్రజా ప్రతినిధులు,మీడియా మిత్రులు కలిసి ఏజెన్సీ చట్టాలను గౌరవిస్తూ చట్టపరమైన ప్రజా సంక్షేమ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.అధికారులపై తప్పుడు ప్రచారాలు చేసే వారిపై అట్రాసిటీ కేసులు తప్పవని హెచ్చరించారు. న్యాయపరంగా పనిచేసే అధికారులకు ఆదివాసి సంఘాలు,ప్రజల సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని సంఘ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జాతీయా ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను,ఆదివాసి సేన మండల అధ్యక్షులు సోలం వినయ్,తుడుం దెబ్బ జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య,సంఘ సభ్యులు తోలం కృష్ణ,ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

*మహబూబాబాద్,డిసెంబర్2,(ప్రభాతవార్త):*



పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును వచ్చిన పిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర వివరాలను పరిశీలించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలన్నారు. సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకాన్ని వారిలో కలిగించా లన్నారు. నిజాయతితో పనిచేయాలన్నారు. పోలీస్‌శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

*బయ్యారం,డిసెంబర్2,(ప్రభాతవార్త):*

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సివిల్ సప్లై డియం కృష్ణవేణి అన్నారు. సోమవారం మండలంలోని గంధంపల్లి రైతుసహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడువకుండా రైతులకు టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. వారి వెంట సిబ్బంది సిఈవో అనూష, వీరభద్రం, సతీష్, రైతులు ఉన్నారు.



## ఆరోగ్య ఉత్సవాల్లో పాల్గొన్న మానుకోట ఎమ్మెల్యే

*మహబూబాబాద్,డిసెంబర్2,(ప్రభాతవార్త):*



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు హైద్రాబాద్‌లోని హెచ్‌ఎండిఎ గ్రౌండ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 213నూతన 108, 104 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 16నర్సింగ్ కళాశాలలను, 28ప్రభుత్వ అనుబంధ హెల్త్‌కేర్ కాలేజీలను, 32ట్రాన్స్ జెండర్ క్లీనిక్‌లను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలో ఎంపికైన 442మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లతో పాటు 24మంది ఫుడ్ సెఫ్టీ అధికారులకు నియామక పత్రాలు అందజేశారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె యాకుబ్, ఉపాధ్యక్షులుగా ఎన్.స్వప్న, నామ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కె.నాగమల్లయ్య, కార్యదర్శులుగా డి.రమేష్, భద్రునాయక్, వివేక్, మంజుల, నర్సింహరావు, హుస్సెన్, జనార్ధనాచారి, మంజుల, రమేష్, హరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సంజీవలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్, పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డిలు వ్యవహరించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం నిబంధనలకు లోబడి అంకితభావంతో పనిచేసి సంఘం బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## భారతవికాస్ పరిషత్ ఆధ్వర్యంలో లాప్‌టాప్ వితరణ

*మహబూబాబాద్ రూరల్,డిసెంబర్2,(ప్రభాతవార్త):*



భారత వికాస్ పరిషత్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని పి.హర్షితకు ఉచితంగా లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, వివి నాగేందర్, ప్రభాకర్‌రెడ్డి, జయప్రకాష్‌లు విద్యార్థినికి లాప్‌టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులతో సమీక్షా సమావేశం

*అశ్వాపురం, డిసెంబర్ 02, (ప్రభాతవార్త).*

రాష్ట్రంలో ఇటీవల మధ్యాహ్న భోజనం వికటించి ఇద్దరు విద్యార్థులు మృతి చెంది, పలువురు విద్యార్థులు అస్వస్థకు గురైన నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్న భోజన కార్మికులతో మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి స్వర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,వంట సమయంలో పరిశుభ్రతను పాటించాలని, వంటకు కొనుగోలు చేసే సరుకుల ఎక్స్ పైర్ డేట్ పరిశీలించాలని, మెనూ ప్రకారం తాజా కూరగాయలను వాడాలని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే వేతనాలు జాప్యం జరుగుతుండటంతో, తాము ఇబ్బందులు పడుతున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికులు అధికారులకు తెలిపారు. వేతనాల జాప్యం పై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు త హ సిల్దార్ తెలిపారు. సమీక్షా సమావేశంలో ఎంపీడీవో గంట వరప్రసాద్, మండల విద్యాశాఖా ధికారి వీరస్వామి, ఎంపీ ఓ ముత్యాలరావు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్**

*బయ్యారం,డిసెంబర్2,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ, గిరిజన, రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజన విషయంలో అపరిశుభ్రత లేకుండా చూసేందుకు అబ్జర్వేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక రైతువేదికలో ఎంఈవో దేవేంద్రచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ విద్యను అందించాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఒ కమిటీని ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు వంటలో రుచిని, నాణ్యతను పరిశీలించాలన్నారు.